www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
ఆదివారం 11 మే 2025
సంపుటి :06 సంచిక : 340 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



భారత సైన్యం, ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో భారీ తిరంగా ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారితో పాటు విద్యార్థులు పట్టణ ప్రజలు

3 లో..

## యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయాం
# మమ్ముల్ని ఆదుకోండి ప్లీజ్...

- కాశ్మీర్ నుండి సురక్షిత ప్రాంతానికి తరలించండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు SKUASTకు చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థుల లేఖ
- తక్షణమే స్పందించిన కేంద్ర మంత్రి
- జిల్లా కలెక్టర్, వర్శిటీ డీన్ తో మాట్లాడిన బండి సంజయ్
- తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరిన సంజయ్
- ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను తరలిస్తున్న జమ్మూకాశ్మీర్ యంత్రాంగం



**హైదరాబాద్ వెలుతురు మే 10:** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కాశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకాశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కాశ్మీర్ యుద్ధ ప్రాంతం నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివరాల్లోకి వెళితే .....

2 లో..




## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు మాకు తెలుసు..

- సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- భద్రకాళి, సమ్మక్క సారక్క జిల్లా మంత్రి సీతక్క మీ శాఖ మంత్రిగా ఉన్నారు
- అనవసరమైన ఆందోళనలు అవసరం లేదు
- వేల సంఖ్యలో హాజరైన పంచాయతీ కార్యదర్శులు
- పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు సీతక్క పొన్నం ప్రభాకర్

2 లో..

# దెబ్బకు దిమ్మ తిరిగిన పాక్

- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- యుద్ధం చేయడానికి సత్తా..సత్తువ లేకుండా చేసిన భారత్
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనికి శక్తిని చాటిన భారత్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్
- ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం



**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):** దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అద్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ

2 లో..

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

- రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు
- సోషల్ మీడియాలో డోనాల్డం ట్రంప్ పోస్ట్

## అబద్దాల ప్రచారంలో
# ఆరితేరిన పాక్

- జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు
- రెండురోజులుగా రెచ్చగొట్టేలా పాక్ చర్యలు
- భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది
- నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ,మే10 ( వెలుతురు):** పాకిస్తాన్ అబద్దాలు ప్రచారం చేస్తూనే..జనావాసాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పికొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల

2 లో..

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రేలానలను నమ్మొద్దంటున్న నిపుణులు



**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):** పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై

2 లో..



## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

- రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు
- బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

**హైదరాబాద్,మే10( వెలుతురు):** పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా

3 లో..

## అట్టహాసంగా
# మిస్ వరల్డ్ పోటీలు

- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన



**హైదరాబాద్,మే10( వెలుతురు):** హైదరాబాద్ మహానగరంలో కన్నుల పండుగగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభమైంది. నివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దేశీయ ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళా ప్రదర్శనల మధ్య మిస్ వరల్డ్

3 లో..

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు



**ములుగు,మే10( వెలుతురు):** ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక

2 లో..

## బెంగుళూరు చేరుకున్న
# వీరజవాన్ భౌతికకాయం

- నివాళి అర్పించిన మంత్రి సవిత
- ఊరేగింపుగా స్వగ్రామానికి చేరిక
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్
- ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య



**శ్రీసత్యసాయి,మే10( వెలుతురు):** ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతిక కాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు–, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు మాకు తెలుసు..

హైదరాబాద్ వెలుతురు మే 10:

పెద్ద అంబర్పేట్‌లో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు సీతక్క ,పొన్నం ప్రభాకర్ వేల సంఖ్యలో హాజరైన పంచాయతీ కార్యదర్శులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నా నియోజకవర్గంలో గ్రామాల్లో నీటి సమస్య ఉండా అని నేను పంచాయతీ కార్యదర్శులతో ఒక అల్పాహార సమావేశాన్ని నిర్వహించాను వారితో చర్చించి గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి సమస్య లేకుండా సక్రమంగా పనిచేయాలని సూచించాను పంచాయతీ కార్యదర్శుల సమస్యలు మాకు తెలుసు.. సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం సానుకూలంగా ఉంది అనవసరమైన ఆందోళనలు అవసరం లేదు భట్టికాలి, సమ్మక్క సారక్క జిల్లా మంత్రి సీతక్క మీ శాఖ మంత్రిగా ఉన్నారు సమస్యలు పరిష్కరిస్తారన్న విశ్వాసం నాకుంది అక్కను సోదరునిగా ఈ సమస్యల పరిష్కారంలో నా వంతు పాత్ర పోషిస్తాను తెలంగాణ ఉద్యమంలో మీ అందరి పాత్రను మర్చిపోలేను పంచాయతీ కార్యదర్శుల నుండి ఆర్డీవీ కార్మికుల వరకు అందరూ పోరాటం చేశారు మీ అందరి ఆశీర్వాదం మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది హామీలు నెరవేర్చే బాధ్యత మాది మీరు మీ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తే.. మీ హక్కులను నెరవేర్చే బాధ్యత మాది గత 10 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం జరిగింది అందుకే మీ సమస్యల పరిష్కారంలో కొంత ఆలస్యం జరుగుతోంది గతంలో ప్రభుత్వము, ప్రభుత్వ సిబ్బంది మధ్య కంచెలు ఉండేవి ఆ కంచెలను తెంచి ఈ సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుంది చీఫ్ సెక్రటరీకి జాబ్ చాట్ లేదు.. అలాగే పంచాయతీ కార్యదర్శులకు కూడా జాబ్ కార్డు ఉండదు గ్రామపంచాయతీల్లో సర్వాధికారాలు మీవే రాష్ట్ర ప్రభుత్వానికి పంచాయతీ కార్యదర్శులు దిక్సూచి, కండ్లు చెవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటంలో పంచాయతీ కార్యదర్శి కీలకపాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కేవలం 250 ఇండ్లని ఇవ్వారు కానీ నా ప్రభుత్వం సంగీతం మొదలుకొని ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది పంచాయతీ కార్యదర్శులు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వారధులు మీరు మీ పనిని బాధ్యతగా కొనసాగించండి అండగా ఉంటాం మీ బాధ్యతను మీరు నెరవేర్చితే మీ హక్కులను మేము నెరవేరుస్తాం హక్కులు బాధ్యతలు కలిసే ఉంటాయి.. ఒకటి లేనిది మరొకటి లేదు గ్రామాల అభివృద్ధి కోసం మీరు మనస్ఫూర్తిగా పనిచేయండి.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది.

## ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గత భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత తీవ్రంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్తాన్ చేసిన డ్రోన్ దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సకాలంలో స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఫలితంగా లాంచ్‌ప్యాడ్‌లు ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది. ఇకపోతే పాకిస్తాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్యలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్తాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయట కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకులను చంపిన వారిని మతం అడిగి మరీ పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డా దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మాట నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్తానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు. ఉగ్రవాదులను రెచ్చగొట్టి భారత్‌పై ఉసిగొల్పుతున్న పాకిస్తానే ఈ విషయంలో వెనక్కి తగ్గక పోవడం వెనక ఆర్మీ ప్రోద్బలం ఉందన్నారు. గతంలో భారత్‌తో కొన్ని సార్లు తలపడ్డ పాకిస్తాన్ గా ఉన్న బంగ్లాదేశ్‌ను కోల్పోయింది. కార్గిల్ విషయంలో ఎదురుదెబ్బ చూసింది. ఆర్థికంగానూ నష్టపోయింది. ఇప్పుడు అదే ధోరణిని కనబరిస్తే పీఓకేను స్వాధీనం చేసుకోవడానికి భారత్ ఏమాత్రం వెనుకాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు పాక్ బలోచిస్తాన్ రూపంలో తిరుగుబాటు- ఎదుర్కొంటోంది. ఏ క్షణంలోనైనా బలోచిస్తాన్ విముక్తి జరగొచ్చు. పాకిస్తాన్‌కు అఫ్ఘనిస్తాన్‌తోనూ గొడవలు ఉన్నాయని అంటున్నారు. భారత్‌తో నేరుగా తలపడలేని పాకిస్తాన్ ఓ వైపు ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేస్తోందని హెచ్చరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పాక్‌ను దనుమాడాలని కూడా సూచిస్తున్నారు.

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్తాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రిగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రిగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను వెనక్కి రప్పిస్తోంది. కర్రిగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్పీఎఫ్ క్యాంపు జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, అలుబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రిగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రిగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రిగుట్టల్లో పెద్ద ఎత్తున కూంబింగ్ కొనసాగుతున్నాయి. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రిగుట్టల మట్టు దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రిగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రిగుట్టలను జల్లెడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రిగుట్టలను వీడుతున్నాయి.

## యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయాం మమ్మల్ని ఆదుకోండి ప్లీజ్...

జమ్మూ కాశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీర్ వ్యవసాయ విజ్ఞాన మరియు సాంకేతిక విశ్వవిద్యాలయం(SKUAST)లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు చిక్కుకుపోయారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణిలతో కాశ్మీర్ లోని ప్రజల నివసిస్తున్న ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లేఖ రాశారు. "మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయబడినందున మేము జమ్మూ కశ్మీర్ నుండి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుండి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి"అని అభ్యర్థించారు.

ఆ లేఖను పరిగణలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, ఎస్పీతో కూడా మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి సూచనతో జమ్మూకాశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

ఆ విద్యార్థుల వివరాలు...

| | |
|---|---|
| 1 | కోత వెంకట్ కశ్యప్ - తెలంగాణ |
| 2 | రవి వెముల-తెలంగాణ |
| 3 | రాజశేఖర్ రావు -తెలంగాణ |
| 4 | పల్లె భరత్ కుమార్ -తెలంగాణ |
| 5 | భూక్య అరుణ్ పాండా -తెలంగాణ |
| 6 | భూక్య మమత -తెలంగాణ |
| 7 | వసంత్ కుమార్ -తమిళనాడు |
| 8 | రాజన్ ధనపాల్ -తమిళనాడు |
| 9 | వి మోహన్ రాజ్ -తమిళనాడు |
| 10 | గోకుల్ రాజ్ బి -తమిళనాడు |
| 11 | అంసారాజ్ ఎం -తమిళనాడు |
| 12 | మణికండన్ -తమిళనాడు |
| 13 | పవిత్ర ఏఎస్ -తమిళనాడు |
| 14 | ప్రియ వి -తమిళనాడు |
| 15 | కయల్ విజి -తమిళనాడు |
| 16 | డి వనతి -తమిళనాడు |
| 17 | ఎం రవీంద్ర నాయక్ -ఆంధ్రప్రదేశ్ |
| 18 | బి శివేశ్వరరావు -ఆంధ్రప్రదేశ్ |
| 19 | షేక్ ఆసిఫ్ బాషా -ఆంధ్రప్రదేశ్ |
| 20 | మోనికా -ఆంధ్రప్రదేశ్ |
| 21 | ఎన్ హరిక శ్రీ -ఆంధ్రప్రదేశ్ |
| 22 | బుస్స లక్ష్మీ కళ్యాణ్ -ఆంధ్రప్రదేశ్ |
| 23 | మహేశ్వర బి -ఆంధ్రప్రదేశ్ |

మొత్తం విద్యార్థులు - 23 మంది

# దెబ్బకు దిమ్మ తిరిగిన పాక్

ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో జరిగిన చర్చలు జరిగాయి. పాకిస్తాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గజోచ్చిన పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవాలంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరకి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపు కోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతగానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితుల తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్తాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్- పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్తాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్తాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

భారత్- పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీకరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ దోవల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

## అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన పాక్

సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన ఈ మీడియా సమావేశంలో విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. ' గత రెండు రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పందిస్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడుతోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడుతోంది. భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఎయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్ పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- సైనికుల ఆస్పత్రిపై దాడి చేశారు. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఎయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారాలు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాడి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిస్సైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపూర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కల్నల్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ఎస్-400 సిస్టమ్‌ను..

తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహీమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్‌కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వంసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపూర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

# బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరుగనున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ- సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. ఈ అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీవీఐపీలు పాల్గొననున్నారు. వీవీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు- చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటుంబాన్ని మహారాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఉదయ్ సామంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ పుట్టిన ఊరు ముంబైలో ఏర్పాటు- చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు- ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందజేయనున్నారు.



## భారత సైన్యం, ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో భారీ తీరంగా ర్యాలీ



**ఆదిలాబాద్ వెలుతురు మే 10:**
భారత సైన్యం, ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఆదిలాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ తీరంగా ర్యాలీ శనివారం నిర్వహించారు, ఈ ర్యాలీలో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారి తో పాటు విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతపట్టుకుని భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. స్థానిక వినాయక చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. దీంతో పట్టణం త్రివర్ణ శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని వెంటనే వారి దేశాలకు తిరిగి పంపాలన్నారు. దేశ సరిహద్దులోని గ్రామాల్లో ప్రజలపై పాక్ ఆర్మీ దాడులు చేయడం హేయమైన చర్య అని, పాక్ దాడులకు భారత సైన్యం దీటైన జవాబు ఇచ్చిందన్నారు. ఉగ్ర మూకలను శాశ్వతంగా నిర్మూలించాలని ఆకాంక్షించారు.


# పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి..)
భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని



మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మధైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు





(మొదటి పేజీ తరువాయి..)
పోటీలు ప్రారంభమైనట్టు ముఖ్యమంత్రి , మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ కరతాల ధ్వనుల మధ్య ప్రకటించారు. తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళల మేళవింపుతో మిస్ వరల్డ్ ప్రారంభం కాగా, 110 దేశాలకు చెందిన ప్రతినిధులు ర్యాంప్ పై ప్రదర్శనగా వచ్చారు. చివరలో మిస్ ఇండియా నందిని గుప్తా త్రివర్ణ పతాకంతో కార్యక్రమానికి అదనపు ఆకర్షణగా నిలిచారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు అండగా, వారి ధైర్య సాహసాలకు నిర్వాహకులు సెల్యూట్ ప్రకటించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా లంబాడా కళాకారులు డప్పు, నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రపంచంలోనే ఒకటైన పురాతన కళగా నిర్వాహకులు ప్రకటించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ





ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల కు సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.



## ఓ జవాన్ వీలునామా...

\- మోకు శ్రీ

నేను అస్తమించని..సూరిడిని
నేను నిష్క్రమించని యుద్ధ యోదుడని

ఈ రాత్రే నాదిరేపటి ఉదయపు
ఉజ్వలమైన గెలుపే నా ఉనికి

శత్రువుతో తెగించేపోరాటమే నా ఊపిరి

నిద్ర లేని అహో రాత్రులు
పోరాటమే నా నిత్య చైతన్యం

దేగ చూపుతో పహరాకాస్తున్న
కండ్లలో ఒత్తులేసుకొని

మంచుగడ్డల్లో బిగుసుకుపోయిన
శరీరాన్ని రాజేస్తున్నాను

శత్రువు గుండెల్లో నిప్పుల కుంపటై...

శత్రువు వదిలే ఆయుదాలను
సరిహద్దుల్లోనేతుద ముట్టిస్తున్నాను

నేను శ్వాసిస్తున్నాను
దేశం ఆత్మ గౌరవం కోసం
నేను జ్వలిస్తున్నను రేపటి గెలుపు కోసం

నేను రాసుకున్న వీలునామా..

**విజయమో
వీర స్వర్గమో...**

# కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం

- మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి



**శ్రీనగర్,మే10( వెలుతురు):**
గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్



ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన



ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.


## సంపాదకీయం..

# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

భాత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్ధాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్ధాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్దానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అ÷-దుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్ధాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్ధాలను, అర్ధసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు-, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెస్‌జ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్టను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్టను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.

# తప్పుడు వార్తలతో పాక్ హల్‌చల్

- ఎప్పటికప్పడు తిప్పికొడుతున్న భారత్
- తప్పడు ప్రచారాలకు చైనా సైదోడు



**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):**
ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్‌తో పాకిస్తాన్ విలవిలలాడిపోతోంది. ఏం చేయాలో, ఎలా దెబ్బకొట్టాలో తెలీక.. చివరకు తప్పుడు ప్రచారానికి తెర తీస్తోంది. దీనికి తన మిత్ర దేశమైన చైనా సపోర్టు కూడా తీసుకుంది. సాధారణ ప్రజలపై తాము దాడులు చేయడం లేదని పాకిస్థాన్ బుకాయింపులను భారత ఆర్మీ తిప్పికొట్టింది. జమ్ములోని నివాస ప్రాంతాలు, ఆలయాలపై పాక్ నిరంతరం దాడులకు తెగబడుతోందని కేంద్రం పేర్కొంది. అందుకు సాక్ష్యంగా వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. జమ్మూకశ్మీర్‌లోని శంభూ దేవాలయం ధ్వంసమైనట్లు రక్షణ శాఖ ఫొటోలు, వీడియోను విడుదల చేసింది. రాత్రంతా డ్రోన్లతో దాడులు చేస్తూనే ఉందని.. భారత ఆర్మీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు- పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు సాయుధ బలగాలు కృతనిశ్చయంతో సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. పశ్చిమ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం కొనసాగుతున్నది. దాయాది పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతున్నది. సరిహద్దు వెంట కవ్వింపు చర్యలకు దిగుతూ.. దాడులు చేస్తున్నది. శనివారం ఉదయం కూడా డ్రోన్ అటాక్ జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకు.. పాక్‌కు చెందిన డ్రోన్లు భారీ సంఖ్యలో అమృత్‌సర్‌లోని ఖాసా కంటోన్మెంట్‌లో కనిపించాయి. తక్షణమే భారతీయ సైన్యం స్పందించింది. ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఆ డ్రోన్లను కూల్చివేసినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. దానికి సంబంధించిన వీడియోను ఆర్మీ విడుదల చేసింది. ఇకపోతే పాక్ తప్పుడు ప్రచారాలకు చైనా దోహదపడుతోంది. పాక్, చైనా రెండూ కలిసి భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 పై తప్పుడు ప్రచారానికి తెగబడ్డాయి.. సోషల్ మీడియా వేదికగా పాకిస్తాన్ పోస్టు చేస్తున్న తప్పుడు ప్రచారాలను చైనా ప్రచారంలోకి తెస్తోంది..భారత్ దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్తాన్ ఎలాగైనా కసి తీర్చుకోవాలనే అక్కసుతో ఏవేవో కుటిల ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడడం, డ్రోన్‌లో దాడులు చేయడం వంటి ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇండియన్ ఆర్మీ వాటిని దీటుగా ఎదుర్కొంటోంది. అయితే ఈ క్రమంలో పాకిస్తాన్ విష ప్రచారానికి సిద్ధమైంది. భారత్ మిలిటరీ స్థావరాలపై దాడి చేశామంటూ ఒకసారి, పాక్ సైబర్ సైన్యం దాడిలో భారత్ పవర్‌గ్రిడ్ 70శాతం నిర్వీర్యమైపోయిందని మరోసారి.. ఇలా తప్పుడు వార్తలు పోస్టు చేస్తోంది. అయితే అ వార్తలన్నీ ఫేక్ న్యూస్ అంటూ భారత వార్తాసంస్థ స్పష్టం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా, భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400పై దాడి చేశామంటూ మరో వార్తను ప్రచారం చేసింది. భారత శక్తిమంతమైన క్షిపణి రక్షణ వ్యవస్థను పాక్‌కు చెందిన జేఎఫ్-17 యుద్ధ విమానంతో కూల్చేశామంటూ పాక్ ప్రభుత్వ రంగ మీడియా సంస్థ పేర్కొంది. అయితే ఈ వార్తలను చైనా ప్రభుత్వ రంగానికి చెందిన మీడియా ప్రచారంలోకి తెచ్చింది. అలాగే అజర్ బైజన్‌కు చెందిన మరో సంస్థ కూడా ఈ వార్తను వైరల్ చేసింది. ఈ వార్తలపై భారత ఆర్మీ అధికారులు స్పందించారు. పాక్ చేస్తున్న ప్రచారం తప్పు అని భారత సైనికాధికారులు తెలియజేశారు. ఎస్-400.. అనేది అత్యాధునిక రక్షణ వ్యవస్థ అని చెప్పొచ్చు. దీని రాడార్ రేంజి సుమారు 600 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో మొత్తం మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులతో పాటూ వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా ఢీకొట్టగలదు. ఈ రక్షణ వ్యవస్థను ప్రపంచంలో ఇప్పటివరకు రష్యా, చైనా, టర్కీలు వినియోగిస్తున్నాయి.

# పాక్‌కు దెబ్బమీద దెబ్బ

- రహిమ్యార్ ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేసిన భారత్
- స్వతంత్ర దేశంగా ప్రకటించకన్న బలూచీ
- వరుస దెబ్బలకు తోడు ఆర్థికంగా కుదేలు




**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):**
యుద్ధం వల్ల పాకిస్తాన్‌కు తేరుకోలేని దెబ్బ తగులుతోంది. పాక్ ఆర్థికంగా కోలుకోవడానికి ఇంకో వందఏళ్లు పడుతుందని అంటున్నారు. అసలుకే ఆర్థికంగా చితికి పోయిన పాక్ ఈ యుద్ధంతో భారీగా నష్టపోయింది. ఇంకా నష్టపోతుంది కూడా. భారత్ ఎంతో తెలివిగా పాకిస్తాన్ ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తోంది. ఏయిర్‌బేస్‌లను టార్గెట్ చేసి ధ్వంసం చేస్తోంది. తాజాగా, దాదాపు 60 ఏళ్ల చరిత్ర కలిగిన రహిమ్యార్ ఏయిర్‌బేస్‌ను భారత్ ధ్వంసం చేసింది. ఈ ఏయిర్‌బేస్ రాజస్తాన్ సరిహద్దు ప్రాంతానికి అతి దగ్గరలో ఉంది. మిలటరీ కార్యకలాపాలతో పాటు సివిల్ ఏవియేషన్‌కు కూడా పాక్ దీన్ని వాడుతోంది. చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ఏయిర్‌బేస్, ఇంటర్‌నేషనల్ ఏయిర్‌పోర్టును భారత్ ధ్వంసం చేసింది. భారత్‌పై దాడి చేసి నష్టాన్నికలిగించామని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్న పాక్, తమ దేవంలో జరుగుతున్న నష్టాన్ని కప్పి పు÷-చుకుంటోంది. మరోవైపు స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపిలు ప్రధాని షెహబాజ్‌ను తిట్టి పోస్తున్నారు. మరోవైపు బలూచీ ఆందోళనలు, దాడులు పాక్‌ను ఊపిరిపీల్చుకోకుండా చేస్తున్నాకు. భారత్‌తో యుద్ధానికి దిగిన పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ పక్కలో బల్లెంలా మారింది. బలూచిస్థాన్‌ను స్వతంత్య్ర దేశంగా ప్రకటించుకునే దిశగా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' (బీఎల్‌ఏ), ఇతర వేర్పాటువాద గ్రూప్‌లు అడుగులు వేస్తున్నాయి. తాము స్వాతంత్ర్యం పొందామని బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. బలూచిస్థాన్‌లో వరుస దాడులతో పాక్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. భారత్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో దాడి చేసేందుకు పాక్ సైన్యం ప్రణాళికలు రచిస్తుంటే.. బలూచిస్థాన్‌లో కీలక ప్రాంతాలపై బీఎల్‌ఏ పట్టు- సాధిస్తున్నది. బాంబుదాడులు, బుల్లెట్లతో విరుచుకుపడుతూ అక్కడ గస్తీ కాస్తున్న పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తంగా ఇటు- తూర్పు ప్రాంతమైన భారత్ నుంచి, అటు- పశ్చిమ ప్రాంతమైన బలూచిస్థాన్ నుంచి జరుగుతున్న దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ప్రస్తుతం పాకిస్థాన్ సైనిక సంపత్తి, ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలను బేరీజు వేస్తే.. అతి త్వరలో పాకిస్థాన్ రెండు ముక్కలు కావొచ్చని, బలూచిస్థాన్ ప్రత్యేక దేశంగా అవతరించే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు. బలూచిస్థాన్‌లో బీఎల్‌ఏ, రెబల్స్ గ్రూప్స్ కలిసి కొంత కాలంగా పాక్ సైన్యంపై, ప్రభుత్వ ఆస్తులపై వరుసగా దాడులు చేస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బలూచిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో బీఎల్‌ఏ, రెబల్స్ దాడులు చేసినట్టు- అక్కడి మీడియా సంస్థలు తెలిపాయి. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గురువారం నాలుగు చోట్ల దాడులు జరిగినట్టు- స్థానిక రేడియో జుంబేష్ ఇంగ్లిష్ తెలిపింది. క్వెట్టా వ్యాప్తంగా పేలుళ్లు, తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించినట్టు- వెల్లడించింది. మేం క్వెట్టాతోపాటు- బలూచిస్థాన్ వ్యాప్తంగా అనేక సైనిక పోస్టులపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నాం అని బీఎల్‌ఏ తెలిపింది. కెచ్, మస్తంగ్, కచి ప్రాంతాల్లో పాక్ సైన్యంపై ఆరు దాడులు చేసినట్టు- వెల్లడించింది. దాడులకు సంబంధించిన వీడియోలను వేర్పాటు-వాదులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బీఎల్‌ఏ అధికార ప్రతినిధి జియాంద్ బలూచ్ తెలిపిన వివరాల మేరకు బలూచిస్థాన్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. దీని ప్రకారం.. బలూచిస్థాన్‌కు కెచ్ జిల్లాలోని దస్తక్ ప్రాంతంలో బీఎల్‌ఏ రిమోట్ కంట్రోల్ ఐఈడీని పేల్చడంతో బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్‌కు చెందిన ఒక సైనికుడు అక్కడికక్కడే మరణించాడు. అదే జిల్లాలోని కెట్గాన్ ప్రాంతంలో పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌పై దాడిచేసి పలువురు సైనికులను హతమార్చారు. జమురాన్ షా డ్యామ్ ప్రాంతంలో ఐఈడీతో పాక్ ఆర్మీ వాహనాలను ధ్వంసం చేశారు. 'బలూచ్ వీరులు ఇప్పుడు నేరుగా పాక్ సైన్యంతో వీధుల్లో పోరాడుతున్నారు. ప్రజలు మాకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. మాకు వైమానిక దళ మద్ధతు అవసరం' అని వేర్పాటు-వాదులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులు, వేర్పాటు- వాదులు పాకిస్థాన్ జెండాలను తొలగించి బలూచిస్థాన్ జెండాలను ఎగురవేశారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని వేర్పాటు-వాదులు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత ఏర్పాట్లకు, అధికారిక పత్రాల తయారీ, పౌరులకు గుర్తింపు కార్డుల జారీకి ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు. ఐక్యరాజ్యసమితి శాంతి దళాన్ని తమ ప్రాంతానికి పంపాలని, పాకిస్థాన్ సైన్యం ఆయుధాలను ఇక్కడే వదిలేసి వైదొలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. బలూచిస్థాన్‌లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసి, క్యాబినెట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే దేశ అవతరణ వేడుకలు నిర్వహిస్తామని, దీనికి మిత్ర దేశాలను ఆహ్వానిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వంలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బలూచిస్థాన్ ప్రజలు పాక్ జెండాలను తొలగించి, సొంత జెండాలను ఎగురవేయడం మొదలు పెట్టారు. ప్రపంచ దేశాలు పాకిస్థాన్‌లోని తమ దౌత్య కార్యాలయాలను బలూచిస్థాన్‌కు తరలించాల్సిన సమయం వచ్చింది. పాకిస్థాన్‌కు వీడ్కోలు.. బలూచిస్థాన్‌కు స్వాగతం' అని బలూచ్ రచయిత మిర్ యార్ బలూచ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మేమెవరి జోలికి వెళ్లం

- మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం
- బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్



**ముంబై,మే10( వెలుతురు):**
పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితీశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీ వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# భారత్-పాక్‌ల మధ్య సయోధ్య కుదురుస్తాం

- పెద్దన్న పాత్ర కోసం చైనా తహతహ

**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):**
భారత్- పాకిస్థాన్ ల మధ్య సమస్యకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈమేరకు పేర్కొనడం గమనార్హం. ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని బీజింగ్ పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో భారత్- పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.



## పివి రావు ఆశయ సాధన కోసం
# మాలలు కృషి చేయాలి




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 10 :**
మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 73వ జయంతిని శనివారం రోజు చౌటుప్పల్ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చౌటుప్పల్ బస్టాండ్ ముందు పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జువ్వి నరసింహ మాట్లాడుతూ జీవితాంతం మాలల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నేత పీవీ రావు అని కొనియాడారు రాజ్యాంగ విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే పివి రావు నాయకత్వం లో అనేక పోరాటాలు నిర్వహించారని, మాలల కోసం పీవీ రావు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి సంగం నర్సింగరావు, నాయకులు జువ్వి రఘుపతి, కట్ట శంకరయ్య, గోలి స్వామి, నామ బాలరాజు, జువ్వి శివ, వల్లబోతు భాస్కర్, సుంకరి హరినాథ్, మనే కుమారస్వామి, నామ సురేష్, ఈసం మహేష్, అనిమల్ యాదయ్య, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కోమ్మాయిగూడెం గ్రామంలో బడిబాట కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే10**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మాయిగూడెం లో విద్యార్థులు నమోదు పెంపుదల కోసం అఖిలపక్ష నాయకులతో, మరియు గ్రామస్తులతో, సమావేశం నిర్వహించడం జరిగింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నమోదు కావాలని, ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించాలని, తీర్మానించడమైనది. దీనికి అందరూ అంగీకారం తెలిపి బడిలో, ఎన్రోల్మెంట్ పెంచే విధంగా, కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మురళీధర్, ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ వెంకన్న, మందడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసచారి, గడ్డం శ్రీనివాస్, మరియు నాయకులు కోనూరు కృష్ణ గౌడ్, కాటమయ్య, బోయపల్లి మల్లేశం, ఎర్ర రవీందర్, నరేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మతల్లి కళ్యాణోత్సవం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 10 :**
మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం కులస్తులు శ్రీ పెద్దమ్మతల్లి ఎనిమిదోవ వార్షిక మహోత్సవం సందర్భంగా పెద్దిరాజు, పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవమును అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించి, సాయంత్రం ఒడిబియ్యం కార్యక్రమం, మహిళలు ఇంటింటా బోనాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా కుల సంఘం పెద్దమనుషులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ, దేవస్థాన కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి దేవస్థాన కమిటీ అధ్యక్షులు పెద్దిగారి విఘ్నేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గట్టు వెంకటేష్, దేవాలయ రంగుల దాత గోదాటి రాకేష్, బోర్ మోటార్ దాత నక్క వెంకటేష్, కుల పెద్దలు బోల్లమోని శంకరయ్య, సొప్పరి అంజయ్య, బోల్లమోని వెంకటయ్య, కొలుకులపల్లి బుచ్చయ్య, గట్టు రామచంద్రం, కందుల పుల్లయ్య, బొల్లమోని శ్రీను, గట్టు మొగలయ్య, రెడ్డమోని శివ, నక్క కిరణ్, గట్టు లింగస్వామి, నక్క ఈశ్వరమ్మ, చిత్రాల యాదమ్మ, బోల్లమోని భవాని, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు .

## వివాహ వేడుకకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం...



**వెలుతురు, చారకొండ 10 మే:**
కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో సీనియర్ పాత్రికేయులు మల్లెపాకుల పరుశురాం.. స్థానిక వివిధ పార్టీ నాయకులతో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 14వ తేదీ బుధవారం కొత్త గేటు సమీపంలోని బిజిఆర్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న తన తమ్ముడి వివాహానికి తప్పని సరి హాజరు కావాలని కోరుతూ..ఎమ్మెల్యేకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నృపాల్ నాయక్, రాములు యాదవ్, వెలిజాల వెంకటేష్ , బాషా, సైదులు, అశోక్ నాయక్, మున్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సోదాలు అన్యాయం..

## కూకట్ పల్లి జర్నలిస్టు సంఘాల నాయకుల నిరసన...

**కూకట్ పల్లి మే 10 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా "సాక్షి" దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు.

**ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా..?**
ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని




సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జీ తొట్ల పరమేశ్ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు.

**రాజకీయ కక్ష సాధింపు లో జర్నలిస్టుల ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం.**
ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అప్ గ్రేడులతోనే సరి పెడితే ఎలా..?

- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వేధిస్తున్న వైద్యుల కొరత
- మెరుగైన వైద్య సేవలు అందుతున్నా... వసతుల లేమితో ఎదురవుతున్న ఇబ్బందులు
- ప్రసవాలలో రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలవడం హర్షనీయం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్






**వనపర్తి వెలుతురు మే10:**
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అప్ గ్రేడులతోనే సరి పెడితే ఎలా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు, వైద్యుల కొరత, వైద్య సిబ్బంది కొరతను ఆర్ఎంవో డాక్టర్ జావేద్ గారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మొదటగా ఏరియా ఆసుపత్రిగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కాలక్రమేనా అప్ గ్రేడ్ చేస్తూ నేడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్చడం, అందులోనూ మెడికల్ కళాశాల మంజూరై టీచింగ్ ఆసుపత్రిగా కూడా కొనసాగుతుందని అన్నారు. కేవలం అప్ గ్రేడ్ తోనే సరిపెడుతున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించకపోవడం వల్ల రోగులకు, రోగుల సహాయకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఉన్న కొద్దిమంది వైద్యులే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రసవాలలో రాష్ట్రంలోనే సంగారెడ్డి, మహబూబ్ నగర్ తర్వాత వనపర్తి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఉందని, నెలలో దాదాపు 500 ప్రసవాలు చేస్తూ రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య విషయంలో సంతృప్తి ఉన్నప్పటికీ ఇంకాస్త మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రికి అనుగుణంగా వైద్య పోస్టులు లేకపోవడం ఇక్కడి ప్రజలకు ఒక శాపంలా మారిందని, 39 ప్రొఫెసర్ పోస్టులకు గాను 14 మంది మాత్రమే ఉన్నారని, అసోసియేట్ పోస్టులు 26 ఖాళీగా ఉన్నాయని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కూడా దాదాపు 65, ట్యూటర్ పోస్టులు 8, ఎస్ ఆర్ పోస్టులు కూడా చాలావరకు ఖాళీగా ఉన్నాయని అన్నారు. స్వయాన ముఖ్యమంత్రి చదువుకున్న జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండడం సరికాదని, వెంటనే అన్ని రకాల వైద్య పోస్టులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆసుపత్రి నిర్మాణ పనులు వీలైనంత త్వరగా మొదలు పెట్టాలన్నారు. పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందాలన్నదే తమ లక్ష్యమని, బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో గతంలో కూడా ఉచిత విద్యా, వైద్యం కోసం పాదయాత్ర చేశామని



ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గిరిధర్ గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు సరోజినీ దేవికి తెలుగు భాషా చైతన్య సమితి జాతీయ పురస్కార ప్రధానం

**హైదరాబాద్ వెలుతురు మే 10:**
తెలుగు భాషకు పట్టాభిషేకం శీర్షికతో తెలుగు భాషా చైతన్య సమితి చేపట్టిన కార్యక్రమంలో శ్రీ త్యాగరాయ గ్రామసభలో ఒకరోజు ఏర్పాటు చేసిన సభలో శ్రీమతి పాలడుగు సరోజినీ దేవికి తెలుగు భాషా చైతన్య సమితి జాతీయ పురస్కారం ప్రదానం చేసింది తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్, రామకృష్ణ చంద్రమౌళి, నందిని సిద్ధారెడ్డి మరియు ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాసీం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ గాధిపతి పిల్లల మర్రిరాములు గారు చేతుల మీదు సరోజన దేవి పురస్కారం అందుకుంది పాలడుగు సరోజినీ దేవి సుమారు 36 సంవత్సరాలు విద్యా వ్యవస్థలో పనిచేసి అనుభవం కలిగిన వ్యక్తి మరియు ఆమె నల్గొండ, కొత్తగూడెం జిల్లాలకు విద్యాశాఖ అధికారిగా మరియు మోడల్ స్కూల్ జాన్ డైరెక్టర్గా పనిచేసే పదవి విరమణ పొందింది విద్యావ్యవస్థలో పనిచేస్తున్నప్పుడు ఎంతోమందికి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ సేవచేస్తుంది అంతేగాక వారి నాన్నగారి పేరు మీద




పాలడుగు నాగయ్య కళా పీఠాన్ని స్థాపించి సాయితీ సేవ చేస్తుంది ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో జానపద రంగం కళా రంగంలో బుర్రకథ, హరికథ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ప్రతి సంవత్సరం వారి తండ్రి గారి పేరు మీద అవార్డు ఇవ్వడం జరుగుతుంది. సరోజినీ దేవికి కూడా వారి నాన్నగారి కళా అబ్బింది,సాహిత్యం లభించింది పాలడుగు నాగయ్య గారి రాసిన రచనలన్నీ రెండు పుస్తకాలు తీసుకొచ్చి తెలుగు సాహిత్యానికి పరిచయం చేసింది పాలడుగు నాగయ్య సమగ్ర సాహిత్యం పేరు మీద రెండు పుస్తకాలను ముద్రించి సమాజానికి అందించింది అంతేకాకుండా సరోజినీ దేవి రాసిన కవితలన్నీ కూడా సరోజినీ కుసుమాల పేరు మీదుగా పుస్తకం తీసుకొచ్చి సమాజానికి అందించింది అంతే కాకుండా సాహితీ కార్యక్రమాలకు పోయి సేవ చేస్తూ ఎన్నో విధాలుగా సాహితీ సేవ చేస్తున్నందుకు తెలుగు భాషా చైతన్య సమితి జాతీయ పురస్కారాలను ప్రధానం చేసింది ఇలాంటి సాహితీ కార్యక్రమాలు ఎంతోసేవ చేయాలని సాయతీ ప్రపంచంలో తనకు స్థానం ఉండాలని కోరుకుంటు చదువు కునే రోజుల్లోనాన్నగారి వెంట వెళ్లి హరికథ బుర్రకథ లో వంతు పాడుతూ ఉండేది పాటలు సాహిత్యం పైన ఆమెకు అభిరుచి ఎక్కువ నిత్యం ఏదో ఒక కవిత గాని పాట గాని ఉత్సాహంతో రాస్తూ పాడుతూ ఉంటుంది

## సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
ఏజెన్సీ గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభానికి ఈ నెల 18న నల్లమల పులిబిడ్డ తెలంగాణ రాష్ట ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అచ్చంపేటకు రానున్న నేపథ్యంలో పి ఏ సి మెంబర్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మన్ననూర్ లోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అలాగే పథకం వివరాలను వెల్లడించారు.



**మన్ననూర్ ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతు రూ. 12600 కోట్లతో సౌర గిరిజల వికాస పథకం ఒక బృహత్తర కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోడుభూములకు సౌర విద్యుత్ తో పాటు సాగునీటి వసతి కల్పిస్తామన్నారు. 6లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని లబ్దిపొందనున్న 2.10లక్షల మంది రైతులకు మేలు కలుగుతుందని గిరిజనులు ఆర్థిక స్వావలంబన మెరుగుపరిచేందుకు ప్రణాళిక చేశామని మన్ననూరులో సీఎం చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభం కానుందని తెలిపారు. ఇదో బృహత్తర పథకం చెంచు గిరిజనుల జీవితాలలో వెలుగులు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర గిరిజల పథకాన్ని అమలులోకి తెస్తుంది. ఇందులో భాగంగా ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, దంపతులు

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు ఈ మధ్య తమ ఆరోగ్యం మెరుగుపడటంతో అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని హజ్రత్ నిరంజన్ షావలి దర్గ, లింగమయ్య స్వామి దేవస్థానం, మాచారం గ్రామంలోని రామాలయం దర్శించుకొని ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు నిర్వహించారు.



అనంతరం జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ జిల్లా అధికారులతో కలిసి ఈనెల18న నల్లమల్ల అటవీ ప్రాంతము గిరిజన ఏజెన్సీలో “సౌర గిరిజల వికాసం”కార్యక్రమాన్ని ప్రారంభించుటకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలు ఉద్దేశించి సమీక్ష నిర్వహించారు. అనంతరం అమ్రాబాద్ రైతువేదికలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రాహితీలతో వస్తున్న వ్యవసాయ పనిముట్లు రైతులకు స్ప్రింక్లర్స్ ,పైపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాచారం గ్రామంలోని రామాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు



మన్ననూరు నిరంజన్ షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



మన్ననూరు లింగమయ్య స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు

# ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత్ పంతం..

- భారత త్రివిధ దళాలకు హ్యాట్సాఫ్..." సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ"
- మోది కి చెప్పుకోమన్న ఉగ్రవాదుల భరతం పడుతున్న త్రివిధ దళాలు...
- చెదిరిన సింధూరం సాక్షిగా “ఆపరేషన్ సింధూర్ “ తో దీటుగా బదులు, ప్రతీకారం ....
- పహల్గం లో ఆడబిడ్డలకు జరిగిన అన్యాయానికి ఆడబిడ్డలతోనే దయాదీ దేశానికి గుణపాఠం,
- ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వమై భరతమాత నుదిటిన విజయ తిలకం దిద్దిన వీరవనితలకు వందనం.....
- కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు విచ్చలవిడిగా దేశంలో జరిపిన దాడులకు, మారణ హెూమానికి ఏనాడూ దీటుగా బదులివ్వలే.. ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వలే....
- సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదుల పీచమనిచేలా కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు ....
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ వెలుతురు మే 10:**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రముకలు జరిపిన దాడిలో 26 హిందూ పురుషులు ప్రాణాలు కోల్పోయారని , భార్యల కళ్ళముందే అతి కిరాతకంగా భర్తలను చంపి ఉగ్రవాదులు ఆడబిడ్డల నుదుటిన సింధూరాన్ని దూరం చేసి, మోడీకి చెప్పుకపోమన్న ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారతదేశం పంతంతో ఉందని, చెదిరిన సింధూరం సాక్షిగా “ఆపరేషన్ సింధూర్ “ తో ఉగ్రముకులకు, దాయాది దేశానికి భారత్ దీటుగా బదులిచ్చిన నేపథ్యంలో దేశంలో అందరి నోట “సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ” అనే మాట వినిపిస్తుందని , ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు, ప్రపంచ దేశాలకు దేశశక్తిని చాటి చెప్పిన భారత త్రివిధ దళాల కు హ్యాట్సాఫ్ చెబుతూ ప్రతి భారతీయుడు గర్వంతో, ఆనందంతో ఉన్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రముకలు అత్యంత కిరాతకంగా జరిపిన కాల్పులతో ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకొని హత్య చేయడం వల్ల అనేకమంది స్త్రీలు వితంతువులుగా మిగిలిపోయి, సింధూరం ను కోల్పోయారన్నారు. బాధిత మహిళలకు సాంఘిక న్యాయం చేసేలా, పసుపు కుంకుమలు కోల్పోయిన తల్లులకి న్యాయం చేయడానికి దేశ త్రివిధ దళాలు చేపట్టిన “ ఆపరేషన్ సింధూర్” బాధ్యతలను ఆడబిడ్డ లకే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఆర్మీ, నేవీ లకు చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ ల నాయకత్వంలో “ఆపరేషన్ సింధూర్”మొదలైందని, పాకిస్తాన్లోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేపట్టి, వందమంది ఉగ్రవాదులను హతమార్చారని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన దాయాది దేశ ఉగ్రముఖలకు, అదే ఆడబిడ్డలతో తగిన గుణపాఠం, బుద్ధి చెప్పారని, ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వం వహించి భరతమాత నుదుటిన వీర విజయ తిలకం దిద్దిన వీర వనితలు , కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లకు యావత్ దేశం వందనాలు తెలియజేస్తుందని చెప్పారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేలా వ్యవహరించే వారిపై మోడీ ప్రభుత్వం కఠిన వైఖరితో ఉందని తెలిపారు. ఉగ్రవాదుల పీచమని చేలా ప్రధాని మోదీ కఠిన, నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ పాలన విజయవంతంగా కొనసాగుతుందని , ఏ విషయంలోనూ ప్రపంచం ముందు తలవంచే పరిస్థితుల్లో నేడు భారతదేశం లేదన్నారు. పహల్గం లో ఉగ్రవాదులు చేసిన దాడి, అన్యాయాన్ని నిలదీసిన ఒక బాధిత మహిళతో ఆ ఉగ్రవాదులు చెప్పిన ఒక్క మాట (మోడీకి చెప్పుక పో) నేడు పాకిస్తాన్ కు ముచ్చెమటలు తెప్పిస్తుందని, యుద్ధ భయం ఏమిటో రుచి చూపించి, . ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో దాయాది దేశానికి మరొకసారి తెలిసి వచ్చేలా చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉగ్రవాదుల దాడులు జరిపి , మారణ హెూమం సృష్టించి వందల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలను గాలిలో కలిపేసిన ఉగ్రవాదులను మట్టి కరిపించే ప్రయత్నం కాంగ్రెస్ ఏనాడు చేయలేదని విమర్శించారు. ఉగ్రవాదులను తుదముట్టించే శక్తి సామర్థ్యాలు, ధైర్య సాహసాలు ఇండియన్ ఆర్మీకి ఉన్నా కాంగ్రెస్ హయాంలో ఆర్మీ కి పూర్తి స్వేచ్ఛను ఇవ్వలేదన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతల విషయంలో కఠిన వైఖరితో ఉందని, దేశ భద్రత విషయంలో భారత త్రివిధదళాలకుపూర్తిస్వేచ్ఛనిచ్చిందన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ లతో ఇండియన్ ఆర్మీ సత్తా ఏంటో ప్రపంచానికి చూపెట్టిందన్నారు.



## ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలి

- మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు
- అంబర్ పేట్ లో భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ




**వెలుతురు, హైదరాబాద్ 10మే:**
ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణ చివేయాలని మాజీ పీసీసీ అధ్యక్షు డు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావం ర్యాలీ వి.హనుమం తరావు ఆధ్వర్యంలో అంబర్ పేట లోని జ్యోతిబాపూలే విగ్రహం నుండి శ్రీరమణ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీ భావ ర్యాలీ చేపట్టారు. ఈ సంద ర్భంగా వి. హనుమంతరావు మా ట్లాడుతూ..ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతో పోరాటం చేస్తున్న భారత సైన్యానికి మరింత ఆత్మస్థై ర్యాన్ని అందించాలన్నారు.భారత సైన్యాం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చేప ట్టిన సింధూర్ ఆపరేషన్ కు యావ త్ భారత్ ప్రజలు అండగా ఉన్నార ని స్పష్టం చేశారు. ఉగ్రవాదం పెంచి పోసిస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పేవరకు ఆపరేషన్ కొనసాగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంప ల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్, ము జాహిద్ ఖాన్,ఆర్.లక్ష్మణ్ యాదవ్, ఖైర తాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు శంభుల ఉషశ్రీ, టీపీసీసీ కార్యద ర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, పి.నారాయ ణస్వామి, హరినాథ్ రెడ్డి,అప్సర్, యూ సఫ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పులి జగన్, గరిగంటి రమేష్, మోత రోహి త్, శంభుల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలు పునూరి కృష్ణ గౌడ్, సత్తిబాబు, రామ్మో హన్, కృష్ణ గౌడ్, రాజేశ్వరరావు, ఠాగూర్ హరి, కోటం అనిల్, ప్రభాకర్, జమీర్, ఫరీద్, లక్ష్మణ్, మహమ్మద్, విజి త రెడ్డి, కవిత, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు...





**కరీంనగర్ వెలుతురు మే 10:**
భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను బిజెపి శ్రేణులు హుజురాబాద్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షులు జిడి మల్లేశం , స్థానిక నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హుజురాబాద్ లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని సన్మానించి, కేక్ కట్ చేయించారు .జిల్లావ్యాప్తంగా బిజెపి శ్రేణులు అందరూ గంగాడి కృష్ణారెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా వివి గౌడ్ జన్మదిన వేడుకలు హాజరైన రాచాల

**పెబ్బేరు వెలుతురు మే 10:**
బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పెబ్బేరు పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హాజరై శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,చెలిమిల్ల రామన్ గౌడ్,రాజు గౌడ్, మాస్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు





## వీర జవాన్ మురళీ నాయక్ అమరహే ...!

***భరత మాత ముద్దు బిడ్డ వీరజవాన్ మురళీ కి అచ్చంపేట పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో అశ్రు నివాళి***

**వెలుతురు న్యూస్, అచ్చంపేట:**
జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన శ్రీ మురళీ నాయక్ వీరమరణం అత్యంత బాధాకరం. అత్యంత వెనుకబడిన కుటుంబంలో పుట్టి సైనికునిగా ఎదిగి దేశ సేవలోనే వీరమరణం పొందారు వారి త్యాగ0 మరువలేనిదని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు బల్మూరి జానకి అన్నారు. నివాళులు అర్పించిన వారిలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మంగ్య నాయక్, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు గౌడు తదితరులు పాల్గొన్నారు

## వివిధ బస్తీ ప్రముఖులు, కాలనీ ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

***డివిజన్ లో డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, బోర్ వెల్స్ ఇతర సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలి***

**హైదరాబాద్ వెలుతురు మే 10:**
శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తన కార్యాలయంలో వివిధ బస్తీ ప్రముఖులు మరియు కాలనీ ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు అందరితో మాట్లాడి వారి యొక్క స్థానిక గా ఉన్న సమస్యలను ముఖ్యంగా డ్రైనేజీ స్ట్రీట్ లైట్స్ మరియు బోర్ వెల్స్ ఇతర సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సింధు నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్ మరియు బస్తీ ప్రముఖులు ప్రియా రాజ్ జైస్వాల్, రమేష్, శివ, నరసింహ, పూర్ణచందర్, మొషిన్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వానికి అభినందనలు

- జీవో 317 బాధితుల సమస్యలను క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించేందుకు ప్రభుత్వం అంగీకారం
- STF రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు




**హైదరాబాద్ వెలుతురు మే 10:**
మే 09 శుక్రవారం రోజున మింట్ కాంపౌండ్ లోని బిసి విద్యుత్ భవన్ లో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక సంస్కరణలు తెస్తుందని, జీవో 317 dis located ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పై STF ప్రాతినిధ్యాన్ని ఉప ముఖ్యమంత్రివర్యులు క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ శ్రీ భట్టి విక్రమార్క గారు క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించుటకు అంగీకరించారని తగు చర్యలు తీసుకొనుటకై సాధారణ పరిపాలన శాఖ ఉన్నత అధికారులను ఆదేశించారని ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు TGE-JAC వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు తెలియజేశారు దశాబ్దాలుగా విద్యావంతులు కోరుతున్న సంస్కరణలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అందులో ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో విద్యను మన పిల్లలకు అందించుటకు ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లు, ఫ్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం, 22 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం, 15000 ల నూతన ఉపాధ్యాయుల నియామకం , పాఠశాలల పారిశుద్యానికి అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటు ,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం , హాస్టల్ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు 70% పైగా మెస్ మరియు కాస్మొటిక్ చార్జీల పెంపుదల ఇవి అన్ని చర్యలు ప్రజా ప్రభుత్వ అధినేత రేవంత్ రెడ్డి గారిని అభినందించ తగినవని ఆయన కొనియాడారు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 411 మంది ఒకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ లు వివిధ కారణాలతో క్రమబద్ధీకరించ బడలేదని వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి వారికి న్యాయం చేయాలని కోరారు

# కాల్పుల విరమణకు అంగీకారం

- శాంతికి ఎప్పుడూ పాక్ కట్టుబడి ఉంటుంది
- అమెరికాను కాళ్లావేళ్లా పడ్డ పాక్ ప్రభుత్వం
- చివరకు శాంతి వచనాలు ప్రకటించిన పాక్ మంత్రి దార్



**ఇస్లామాబాద్,మే10( వెలుతురు):**
కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్టు పాక్ ప్రకటించింది. తక్షణం కాల్పులను విరమించేందుకు భారత్ కూడా అంగీకరించిందని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. పాక్, భారత్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, భద్రతకు పాక్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా శాంతిస్థాపనకు ప్రయత్నిస్తుందని ఎక్స్ వేదికగా విదేశాంగ మంత్రి ఓ పోస్టు పెట్టారు. శనివారం వరకూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయి ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజుల నుంచీ పాక్ మిసైళ్లను ధ్వంసం చేస్తున్న భారత్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇకపై జరిగే ప్రతి ఉగ్రవాద చర్యను యుద్ధ చర్యగా భావిస్తామని భారత వర్గాలు పేర్కొనడం ఒక్కసారిగా పరిస్థితిని మార్చేసింది. భారత్ భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. అయితే, యుద్ధం తప్పదని అనుకుంటున్న తరుణంలో భారత్, పాక్ యుద్ధ ప్రకటనకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు పేర్కొనడం ఆ వెంటనే పాక్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు క్రమంగా యుద్ధం దిశగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరు ప్రాంతాల్లో దాడులు కొనసాగుతుండగా, సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో యుద్ధ వాతావరణం పెరుగుతోంది. ఇదే సయమంలో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మాట్లాడుతూ, భారతదేశం తన దాడుల చర్యను ఆపితే, పాకిస్తాన్ కూడా అదే చేస్తుందన్నారు. ఈ ప్రకటన, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకుండా సంయమనం పాటించాలనే సంకేతాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం భారత్ పాకిస్తాన్‌లోని మూడు కీలక వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ స్థావరాలు షోర్కోట్‌లోని రఫీకీ ఎయిర్‌బేస్, చక్వాల్‌లోని మురిద్ ఎయిర్‌బేస్, రావల్పిండిలోని నూర్ ఖాన్ (చక్లాలా) ఎయిర్‌బేస్‌లు ఉన్నాయి. భారత్ గగనతల–ఉపరితల క్షిపణులతో ఈ దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున నష్టం ఏర్పడింది. అయినప్పటికీ పాకిస్తాన్ మాత్రం తమ వైమానిక దళ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎంత నష్టం జరిగినా కూడా పాకిస్తాన్ మాత్రం అదే పాట పాడుతోంది. మరోవైపు పాకిస్తాన్ తీరును చూసి టర్కీ సహా ఏ దేశాలు కూడా సపోర్ట్ చేయడం లేదు. చైనా పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నా కూడా ప్రస్తుతం మాత్రం పాకిస్తాన్ ఏకాకిగా మారిపోయింది. ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో తమ దేశాన్ని కాపాడాలని పాకిస్తాన్.. అగ్రరాజ్యమైన అమెరికాను వేడుకుంది. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ఇండియాతో శాంతి ఒప్పందం కుదుర్చాలని వేడుకున్నారు. ట్రంప్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కానీ బేరసారాల కోసం వెళ్లిన పాకిస్తాన్‌కు ఇక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. ఈ విషయంలో మాత్రం పాకిస్తాన్ వెనక్కి తగ్గాలని మార్కో రూబియో సూచించారు. ముందుగా దాడులు చేసింది పాకిస్తాన్ కాబట్టి, భారత్ విషయంలో తప్పులేదన్నారు. ఈ క్రమంలో భారతదేశం తన దాడుల చర్యను ఆపేస్తే, మేము కూడా ఆపేస్తామని పాక్ ఉపప్రధాని అన్నారు. అందుకోసం చర్యలు తీసుకోవాలని అమెరికాను కోరారు.

# సేవ లో నూతన శకానికి శ్రీకారం చుట్టిన ఉత్తమ లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

- లయన్స్ క్లబ్ లో ఇంటర్నేషనల్ పిన్ అవార్డ్ పొందిన లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి
- వంద సార్లు రక్తదానం చేసి ప్రాణం పోసిన మరో బ్రహ్మ

**మెదక్ జిల్లా వెలుతురు మే 10:**
కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహా పురుషులౌతారు, తరతరాలకు తరగని వెలుగౌతారు అనేది అక్షర సత్యం. మనిషై పుట్టిన వాడు కారాదు మట్టి బొమ్మ, పట్టుదలే ఉంటే కాగలడు మరో బ్రహ్మ అనేది ఇక్కడ నిత్య సత్యం. సేవ లో నూతన శకానికి శ్రీకారం చుట్టిన ఉత్తమ లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి లయన్స్ క్లబ్ లో ఇంటర్నేషనల్ పిన్ అవార్డ్ పొందిన లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ లో సైతం వంద సార్లు రక్తదానం చేసి ప్రాణం పోసిన మరో బ్రహ్మ గా నిలిచి కొత్త శకానికి నాంది పలుకుతూ రెడ్ క్రాస్ అయిన లయన్స్ క్లబ్ అయినా ఏ రంగంలో నైన సక్సెస్ సాధించాలంటే పట్టుదలతో ముందుకెల్లి విజయాన్ని సొంతం చేసుకున్న మన మెదక్ జిల్లా ఆణిముత్యం లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. మానవత్వం పరిమళించే మంచి మనిషి లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి గారికి తన సహచర లయన్స్ గర్వించేలా ఉత్తమ సేవలకు అపూర్వ గుర్తింపు లభించడం అపూర్వం, అద్భుతం, అనిర్వచనీయం అని ప్రధాన వక్తలు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కి లయన్స్ అంతర్జాతీయ అవార్డ్ ప్రధానోత్సవము ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ రామాయంపేట చార్టర్




ఆర్తులకు అన్ని రకాలుగా సేవలందిస్తూ గత రెండున్నర దశాబ్దాలుగా రక్త అవయవ దానాలకు కృషి చేస్తూ, అత్య వసర పరిస్థితులలో అవసరము ఉన్నవారికి సేవలందిస్తూ, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ, రక్త అవయవ దానాల

యువకులకు అవగాహన కల్పిస్తూ, వృద్ధులకు ఆపదలో ఉన్నవారికి అన్ని రంగాలలో సేవలందిస్తున్న లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కి లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫిబ్రయిషీయో అలివేరా అభినందిస్తూ లయన్స్ అత్యంత ప్రతిష్టాకరమైన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్షిప్ మెడల్ను లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి. బాబురావు కానిస్టిట్యూషనల్ ఏరియా లీడర్ ఆర్ సునీల్ కుమార్ అభినందిస్తూ హైదరాబాదు లో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని 8 లైన్స్ జిల్లాల నుండి పాల్గొన్న లయన్స్ ప్రతినిధులు పాల్గొన్న "మల్టీకాన్ కన్వెన్షన్" లో అవార్డును ప్రధానం చేశారు. కాగా రాజశేఖర్ రెడ్డి 54 మార్లు రక్తదానం చేసి ప్రాణాపాయకర స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేస్తున్నారని, రక్తదాన శిబిరంలను నిర్వహిస్తూ, అవయవ దానం ల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, మారుమూల గ్రామాలలో సైతం అవయవ

# అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):**
పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు



ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గాంలో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

# జనావాసాలతపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

- ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం
- హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్
- హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత
- శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం

**న్యూఢిల్లీ,మే10( వెలుతురు):**
ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ రెచ్చొట్టే చర్యలకు దిగుతోంది. ఢిల్లీ, శ్రీనగర్‌తో పాటు, సరిహద్దు వెంబగి గ్రామాలపై దాడులకు తెగబడుతోంది. ఢిల్లీపై దాడి చేయడమే లక్ష్యంగా చేసిన దాడిని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొట్టింది. పాకిస్థాన్ డ్రోన్లను మన సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నా.. మళ్ళీ క్షిపణులు ప్రయోగిస్తోంది. తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉంటుందని తెలుస్తుంది. శనివారం తెల్లవారుజామున, రావల్పిండి లోని నూర్ ఖాన్, పంజాబ్‌లోని చక్వాల్‌లోని మురిద్, షోర్కోట్‌లోని రఫీకితో సహా నాలుగు పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు సమాచారం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడి జరిగినట్లు ఆ దేశ డైరెక్టర్ జనరల్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి వెల్లడించారు. ఎల్ఓసీ వెంబడి 26 డ్రోన్లు కనిపించాయని.. వీటిలో అనుమానిత సాయుధ డ్రోన్లు ఉన్నాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్ మరియు లఖీ నాలా ఉన్నాయి. విచారకరంగా, ఫిరోజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడికి పాల్పడ్డట్టు ప్రభుత్వం తెలిపింది.భారత్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న పాకిస్థాన్ తాజాగా శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుళ్లు సంభవించినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో




ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని తెలిపారు. ఈ పేలుళ్ల కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారని.. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు. పేలుళ్ల శబ్దం వినిపించిన వెంటనే పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి.. ప్రజలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. అవంతిపురం సమీపంలో ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడినట్లు- గుర్తించామన్నారు. శనివారం తెల్లవారు జామున శ్రీనగర్ విమానాశ్రయంపై.. ఎయిర్ బేస్‌పై డ్రోన్లతో దాడి చేయగా.. సైన్యం వాటిని తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో పాక్ వరుస దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో, బాల్కనీల్లో ఉండకుండా ఇళ్లల్లోనే ఉండాలని హెచ్చరించారు. పంజాబ్‌లోని బఠిండాలో అధికారులు రెడ్ అలర్ట్ విధించారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో పేలుళ్లు సంభవిస్తుండడంతో దానితో సహా ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 32 విమానాశ్రయాలను ఈనెల 15 వరకు మూసివేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. భారత్ సరిహద్దుల్లో పాక్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయని భారత సైన్యం వెల్లడించింది. అమృత్ సర్ ఖాసా కంటోన్మెంట్‌పైకి పాక్ డ్రోన్‌లు ప్రయోగించిందని, పాక్ డ్రోన్లను వచ్చినవి వచ్చినట్లు సమర్థంగా కూల్చివేశామని స్పష్టం చేసింది. సాధారణ పౌరులపై దాడులు ఆమోదనీయం కాదని పేర్కొంది. ఎలాంటి దాడులనైనా భారత సైన్యం దీటుగా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉందని బదులిచ్చింది.

# శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

**హైదరాబాద్,మే10( వెలుతురు):**
నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## కల్లు రవాణాపై ఆంక్షలేమి లేవు



**నల్గొండ, మే 10, ( వెలుతురు)**

తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం. చాలా మంది తాటి, ఈత కల్లును ఇష్టంగా తాగుతుంటారు. కొందరు దాన్ని వ్యసనం అంటే.. మరికొందరు అలవాటు పడిన ఓ సాంప్రదాయం అంటుంటారు. ప్రకృతి ప్రసాదించిన అమృతమని చెబుతుంటారు. పట్టణాల్లో నివసించేవారు సైతం పల్లెటూళ్ల నుంచి వచ్చే తమ బంధువులు, స్నేహితుల ద్వారా కల్లును తెప్పించుకుంటుంటారు. అయితే ఇలా తీసుకొచ్చే క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ వెహికల్స్‌లో అయితే ఓకే కానీ.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అయిన ఆర్టీసీ బస్సుల్లో కల్లును తీసుకెళ్లొచ్చా..? ఇదే విషయంపై ఓ మహిళ యవ్వారం చర్చకు దారి తీసింది.నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన ఓ మహిళ కల్లు బాటిళ్లతో నల్గొండ బస్సు ఎక్కింది. అది గమనించిన డ్రైవర్, కండక్టర్ బస్సులోకి కల్లు తీసుకురాకూడదని చెప్రారు. కల్లు బాటిళ్లు తీసుకెళ్లకూడదంటూ ఆమెను మధ్యలోనే దింపేశారు. దీంతో సదరు మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా ఆ బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేసింది. ఇది తమ ఊరిలో చేసే సాంప్రదాయమని.. పుట్టిన రోజు సందర్భంగా కల్లు తీసుకెళ్తున్నానని వెల్లడించింది. కల్లు తీసుకెళ్తుంటే.. నువ్వెవ్వరు నన్ను ఆపేదంటూ కాసేపు హల్‌చల్ చేసింది.సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను శాంత పరిచారు. అనంతరం బస్సు అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్టీసీ బస్సుల్లో కల్లు తీసుకురాకూడదనే రూల్ ఏమైనా ఉందా..? కల్లును బస్సులో తీసుకుపోవడాన్ని ప్రభుత్వం నిషేదించిందా? తెలంగాణలోని దానిని బ్యాన్ చేశారా..? ఈ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలని కొంతమంది నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ఆ మహిళ యవ్వారం ఇప్పుడు కొత్త చర్చకు దారి తీసింది.ఇక రూల్స్ విషయానికొస్తే.. తెలంగాణలోని బస్సుల్లో కల్లు తీసుకెళ్లటం నిషేదం అంటూ స్పష్టమైన నిబంధనలు లేవు. సాధారణంగా ప్రయాణికులు తమ వ్యక్తిగత అవసరాల కోసం పరిమిత మోతాదులో తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండవచ్చు. అయితే ఎక్కువ మ్నోత్తంలో తరలించడం చట్టవిరుద్ధం కావచ్చు. వాణిజ్యపరమైన ఉద్దేశ్యంతో కల్లును తరలించటం పైనా నిషేదం ఉండొచ్చు. పరిమిత మోతాదులో కల్లును తీసుకెళ్లినా.. ప్యాకింగ్ సరిగా ఉండాలి, ఇతరులకు అసౌకర్యం కలిగించకూడదు. అలాగే కల్లును అనుమతించే విషయంలో ఆర్టీసీ అధికారుల తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎక్సైజ్ అధికారులు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.

## స్వచ్ఛ పల్లెలు కోసం యాప్




**హైదరాబాద్, మే 10, ( వెలుతురు)**

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా స్వచ్ఛ పల్లెలే లక్ష్యంగా సరికొత్త యాప్‌ను రూపొందించింది.తద్వారా చెత్త సేకరణ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపనుంది. ఎన్ని చర్యలు చేపట్టినా పం చాయతీల్లో చెత్త సేకరణ సరిగా ఉండకపోవడం, డంపింగ్ యార్డులతో పంచాయతీల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పెంచే దిశలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కార్యాచరణను రూపొందించారు. దీంతో చెత్త సేకరణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. వారం, పది రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి రానున్నది.ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు పీఎస్ యాప్ అందింది. ఆ యాప్‌లో పంచాయతీ ల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమాచారా న్ని పొందుపరుస్తున్నారు. ప్రతిరోజు కాలువలు, వీధులు, ఇన్ స్టిట్యూషన్లను శుభ్రపరి చే సమాచారం, ఫొటోలను చేరుస్తున్నారు.ఇప్పుడు అదే యాప్‌లో మరో ఆప్షన్‌ను ప్రభుత్వం చేర్చింది. ఆ ఆప్షన్ ద్వారా ప్రతిరోజు గ్రామంలో ఎన్ని నివాసాల నుంచి చెత్త సేకరించారు. ఎంత మేర చెత్త పోగయ్యింది. అందులో తడి చెత్త, పొడి చెత్త ఎం త వంటి సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శులు అప్‌లోడ్ చేయనున్నారు.యాప్‌లో అప్‌లోడ్ చేసిన సమచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. సేకరించిన చెత్తను ఎక్కడో ఒక చోట డంప్ చేయకుండా చర్యలుతీసుకోనున్నారు. తడి చెత్తను 60 రోజులో ఎరువుగా మార్చాలి, కేజీ పొడి చెత్త 60 రోజుల్లో 150 గ్రాముల ఎరువుగా మారుతుంది.ప్లాస్టిక్, సీసాలు వంటి పొడి చెత్తను ప్లాస్టిక్ డిస్పోస్ కేంద్రాలకు తరలించడం లేక అమ్మేయడం చేస్తారు. ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో డంప్ చేయకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఒక్కో వ్యక్తి కనీసం 100 గ్రాముల చెత్తను జనరేట్ చేస్తారని అంచనా.దానికనుగుణంగా ఆయా గ్రామాల్లో అంత మేర చెత్త సేకరణ జరగకపోతే పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేనట్టుగా గుర్తిస్తారు. అలాంటి సందర్భంలో పంచాయతీ కార్యదర్శిని అప్రమత్తం చేసి, చెత్త సేకరణ ప్రక్రియను మెరుగుపరిచేలా అధికారులు ఆదేశాలిస్తారు. యాప్ ద్వారా నిత్యం చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛదనం పెరుగనున్నది.

## శంషాబాద్ విమానాశ్రయంలో భద్రత కట్టుదిట్టం

**రంగారెడ్డి మే 10, ( వెలుతురు)**

హైదరాబాద్ శంషాబాద్ అంతర్జా తీయ విమానాశ్రయంలో అధికా రు లు భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో ఎయిర్పోర్టుకి భద్రత కల్పి స్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలి జెన్స్,ఎస్బీ పోలీ సుల సమన్వయంతో విమానాశ్ర యానికి భద్రత కల్పించారు. ఎయిర్పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవే క్షిస్తు న్నారు.ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికా రులు సూచించారు.పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికుల ను అధికా రులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా రు.శంషాబాద్ విమానాశ్రయం నుం చి జోధ్పుర్, శ్రీనగర్, అమృత్సర్, చండీగఢ్, రాజ్కోట్ వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేశారు. మరో వైపు శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్ర యంలో బాంబు పెట్టిన ట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్త మైన పోలీసు లు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్తో విమానాశ్రయం లో తనిఖీలు చేపట్టింది. ఈ ఘటన అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# ఎడారిగా మారుతున్న మూసీ ప్రాజెక్టు



**నల్గొండ, మే 10, ( వెలుతురు)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో అతిపెద్ద ప్రాజెక్టు మూసీకి ముప్పు పొంచి ఉంది. ఓవైపు మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తుండగా.. మరోవైపు జలాశయ నీటి సామర్థ్యం తగ్గి ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోయింది.ఉమ్మడి పాలకులకు తోడు.. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం పుణ్యమం టూ మూసీ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యింది. పలుమార్లు ప్రాజెక్టు గేట్లు వరద నీటికి కొట్టుకుపోయిన నీరంతా సముద్రం పాలయ్యింది. 42వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన మూసీ ప్రాజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకుంటోంది.ఏటా వరద నీటికి భారీగా మట్టి వచ్చి ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇటీవల కేంద్ర జలసంఘం నిర్వహించిన సర్వేలోనూ మూసీ ప్రాజెక్టు 15 శాతానికి పైగా పూడిపోయినట్టు నివేదికతో సహా బహిర్గతం చేసింది. నిజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నిండా ఉద్దండ నేతలే ఉన్నా.. మూసీ ప్రాజెక్టుపై మాత్రం శీతకన్ను వీడడం లేదు. మరోవైపు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గి రైతాంగం భారీగా నష్టపోతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో అప్పట్లో మంచి టెక్నాలజీ వినియోగించారు. ప్రాజె క్టుకు గేట్ల కింది భాగంలో 10 స్కవర్ గేట్లను ఏర్పాటు చేశారు. వరద నీటిరూపంలో ప్రాజెక్టు గేట్ల వద్దకు చేరే మట్టి, బురదను స్కవర్ గేట్లు ఎత్తి బయటకు పంపే వీలు ఉంటుంది. అయితే 1987లో మూసీకి వచ్చిన వరద తాకిడికి 8వ నంబర్ స్కవర్ గేటు పూర్తిగా కొట్టుకుపోయిందిశిథిలావస్థకు చేరిన 10 స్కవర్ గేట్లను కాంక్రీట్తో పూర్తిగా మూసేయడంతో అప్పటికీ సమస్య తీరిపోయింది. కానీ ప్రాజెక్టు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని చెప్పాలి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లా వికా రాబాద్ అడవుల్లో మొదలై.. హైదరాబాద్, భువనగిరి, నల్లగొండ జిల్లాల మీదుగా సూర్యాపేటకు వచ్చి చేరుతుంది.పైప్రాంతంలోని వరద నీటితో పాటు ఉపనదులు, వాగులు వంకల్లోని ఇసుక, మట్టి కొట్టుకుని ప్రాజెక్టులోకి భారీగా చేరు తుంది. ఈ పరిస్థితిని అప్పట్లోనే అంచనా వేసిన నిపుణులు మూసీ ప్రాజెక్టుకు స్కవర్ గేట్లు ఏర్పాటు చేశారు. కానీ గత పాలకులు వాటిని పట్టించుకోకుండా కాంక్రీట్తో స్కవర్ గేట్లను మూసేయడంతో సిల్ట్ బయటకు పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో మూసీ ప్రాజెక్టు ఏటేటా పూడిపోతోంది.మూసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 40 గ్రామాలకు చెందిన 41,800 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగుకు నీటిని అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.అయితే ఆ సమయంలో ఆశించిన మేరకు వరద ప్రాజెక్టుకు చేరకపోవడంతో 1973లో దీన్ని యాసంగిలో ఆరుతడి పంటలకు నీటిని అందించే ప్రాజెక్టుగా మార్చిన అధికారులు సాగు విస్తీర్ణాన్ని 33వేల ఎకరాలకు కుదించారు. నిజానికి ఈ ప్రాజెక్టు నిర్మించిన మొదట్లో సదరు 4 నియోజకవర్గాల్లోని 45వేల ఎకరాలకు సాగునీరు, సూర్యాపేట పట్టణానికి తాగునీటిని అందించిన ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టులో పూడిక చేరడంతో ప్రస్తుతం కేవలం 30వేల ఎకరాలకు సైతం నీటిని అందించలేని దుస్థితికి చేరింది. పూడికతో నిండి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది.

మూసీ ప్రాజెక్టులో పూడిక తొలగిస్తే.. దాదాపు 15వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం దక్కుతుంది. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం కంటే.. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకుంటే.. ఎన్నో వ్యయప్రయాసలు తప్పుతాయని రైతాంగం అభిప్రాయపడుతోంది.కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో నిర్వహించిన సర్వే మూసీకి పూడిక ముప్పును హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 87జలాశయాలు పూడిక కారణంతో వేగంగా నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్న సీడబ్ల్యూసీ సర్వేలో తెలంగాణలోని ఉస్మాన్సాగర్తో పాటు మూసీ జలాశయం ఉన్నాయి.మూసీ జలాశయంలో ఇప్పటికే 15.32శాతం మేర సెడిమెంటేషన్(పూడిక) ఉందని పరిరక్షణ చర్యలు తప్పనిసరని ఈ సర్వే సూచించింది.

4.46టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మితమైన మూసీ నిర్మించిన నాటి నుంచి 2024వరకు 0.74టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయి ప్రస్తుత నీటినిల్వ సామర్థ్యం 3.72టీఎంసీలకు పడిపోయిందని పేర్కొంది. మూసీలో పూడిక తొలగింపు, పరిరక్షణ చర్యలు చేపట్టకుంటే 2084నాటికి జలాశయ సామర్థ్యం ఒక టీఎంసీ మేర తగ్గిపోతుందని హెచ్చరించింది.

# ఎకరం భూమి 95 లక్షలు

**వరంగల్, మే 10, ( వెలుతురు)**

వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ ప్రాజెక్టు ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న ఈ విమానాశ్రయానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి భూసేకరణ అతిపెద్ద అవరోధంగా నిలిచింది. అయితే.. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ సత్యశారద నేతృత్వంలోని అధికారుల బృందం గత కొద్ది రోజులుగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులతో జరిపిన నిరంతర చర్చలు ఫలించాయి. ఎట్టకేలకు తమ భూములను విమానాశ్రయ అభివృద్ధికి ఇవ్వడానికి రైతులు సానుకూలంగా స్పందించడం శుభపరిణామం.వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో మామునూరు విమానాశ్రయం ఉండటంతో ఇక్కడి భూములకు మంచి విలువ ఉంది. అందుకే రైతులు తమకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిర్వాసిత గ్రామాలైన ఖిలా వరంగల్ మండలంలోని నక్కలపల్లి, సంగెం మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లిలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే భూముల వివరాల సర్వేను పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా.. భూముల హద్దులు గుర్తించడం.. వాటి యాజమాన్య హక్కులను నిర్ధారించడం వంటి పనులు జరిగాయివరంగల్ ఎయిర్‌పోర్టు ఆలస్యానికి కారణం వారే: కేంద్రమంత్రి రామ్మోహన్ప్రస్తుతం మామునూరు విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) ఆధీనంలో 696.14 ఎకరాల భూమి ఉంది. విమానాశ్రయాన్ని విస్తరించేందుకు అధికారులు అదనంగా 136 మంది రైతుల నుండి మరో 253 ఎకరాల భూమిని



సేకరిస్తున్నారు. ఈ భూసేకరణ కోసం గత సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసింది. భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి రాగానే విమానాశ్రయ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కేంద్ర విమానయాన శాఖ కూడా ఇప్పటికే రూ. 450 కోట్లు కేటాయించింది. భూసేకరణ పూర్తయిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలియజేయగానే, ఏఏఐ విమానాశ్రయ విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించనుంది.నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు గతంలో చెల్లించిన పరిహారం మరియు ఇతర సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. నిర్వాసితులకు జనరల్ అవార్డు ప్రకారం ఎకరాకు రూ. 65 లక్షల చొప్పున ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే.. జిల్లా కలెక్టర్‌కు ఉన్న విచక్షణాధికారాలను ఉపయోగించి ఈ జనరల్ అవార్డుకు మరో 50 శాతం వరకు పెంచి ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఒకవేళ ఇది నిజమైతే.. నిర్వాసితులకు ఎకరాకు దాదాపు రూ. 95 లక్షల వరకు నష్టపరిహారం అందే అవకాశం ఉంది. ఒకవేళ ఇంత భారీ మొత్తం పరిహారం చెల్లిస్తే.. రాష్ట్రంలో ఇప్పటివరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన అత్యధిక మొత్తం ఇదే అవుతుంది.


# హరీష్ నోట... చంద్రబాబు మాట... టీడీపీ బాధ్యతలా



**మెదక్, మే 10, ( వెలుతురు)**

ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై దృష్టి పెట్టారా? టిడిపిని బలోపేతం చేయాలని చూస్తున్నారా? టిడిపి రాష్ట్ర పగ్గాలు సమర్థవంతమైన నేతకు అప్పగించాలని భావిస్తున్నారా? ఇప్పటికే ఆ నేత దొరికారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఏపీలో మాదిరిగా తెలంగాణలో సైతం బిజెపితో జతకట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అంతకుముందు సరైన నేతకు టిడిపి పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. కొద్ది రోజుల్లో టిడిపి రాష్ట్ర పగ్గాలు ఓ నేతకు అప్పగిస్తారని తెగ ప్రచారం నడుస్తోంది.2023 తెలంగాణఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. కాసాని జ్ఞానేశ్వర్ కు టిడిపి రాష్ట్ర పగ్గాలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పెంచారు. అయితే ఇంతలో అప్పటి జగన్ సర్కార్ చంద్రబాబును అరెస్టు చేసింది. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగడంతో.. టిడిపి పోటీకి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది. అయితే ఆ నిర్ణయంతో మనస్థాపానికి గురైన కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దాని భర్తీపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఫోకస్ చేసినా.. నియామకం మాత్రం చేపట్ట లేకపోయారు.అయితే ఇటీవల చాలా రకాల పేర్లు తెరపైకి వచ్చాయి. నందమూరి సుహాసిని, అరవింద్ కుమార్ గౌడ్.. ఇలా చాలామంది ప్రముఖుల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పుడు మాజీ మంత్రి హరీష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బి ఆర్ఎస్ కు చెందిన హరీష్ రావు పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే పార్టీ మారతారని.. తెలుగుదేశం పార్టీ పగ్గాలు అందిస్తే తీసుకుంటారని తెలంగాణలో కొత్త టాక్ మొదలైంది. అందుకు తగ్గట్టుగానే హరీష్ రావు ఇటీవల చంద్రబాబును పొగుడుతున్నారు. చాలా వేదికల వద్ద చంద్రబాబు గొప్పతనం ప్రస్తావిస్తున్నారు. దీంతో హరీష్ రావు తెలుగుదేశం పార్టీలో చేరడం ఖాయమని ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. తొలు త హరీష్ కుమార్ బిజెపిలోకి వెళ్తారని టాక్ నడిచింది. కానీ అక్కడకు వెళ్తే సాధారణ గౌరవం మాత్రమే దక్కుతుందని.. టిడిపిలోకి వెళ్తే నాయకత్వ బాధ్యతలు ఇస్తారని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ జరిగిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ హరీష్ రావుకు ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. కనీసం ప్రాంగణంలో హరీష్ రావు ఫోటో కూడా ఏర్పాటు చేయలేదు. ఒకప్పుడు పార్టీలో ట్రబుల్ షూటర్ గా ఉంటూ.. కెసిఆర్ కు అండగా ఉండేవారు హరీష్ రావు. కానీ క్రమేపి కేటీఆర్ ప్రాముఖ్యత పెరుగుతోంది. మరోవైపు టిఆర్ఎస్ పరిస్థితి కూడా మెరుగుపడడం లేదు. వచ్చే ఎన్నికల్లో బిజెపి వైపు ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఏపీలో పొత్తు వర్కౌట్ కావడంతో బిజెపి తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీతో జతకట్టే అవకాశం ఉంది. ఇటువంటి సమయంలో టిడిపిలో చేరితే రాష్ట్ర పగ్గాలు అందుకోవచ్చు. బిజెపితో కలిపి అధికారాన్ని పంచుకోవచ్చు. అందుకే హరీష్ రావు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఆ రెండు దేశాలకు బైకాట్...



**న్యూఢిల్లీ, మే 10, ( వెలుతురు)**

పహల్గామ్ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కూడా చాలా దేశాలు మద్దతు పలికాయి. పాకిస్తాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద శిబిరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఈ ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రశంసలు కురిపించాయి. అయితే టర్కీ, అజర్‌బైజాన్ మాత్రం.. పాకిస్తాన్‌కు బాసటగా నిలిచాయి. భారత్ చేపట్టిన చర్యలను ఖండించాయి. ఆ రెండు దేశాలు భారత్‌ను వ్యతిరేకిస్తూ.. అదే సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా అజర్‌బైజాన్, టర్కీలకు బిగ్ షాక్ తగిలిందిభారత్, పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం తలెత్తిన తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కీలక నిర్ణయాలకు తెర లేపాయి. పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న దేశాలైన టర్కీ, అజర్‌బైజాన్‌లకు.. ఇప్పటి నుంచి కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ఆయా సంస్థలు కీలక ప్రకటన చేశాయి. అంతేకాకుండా ఈ రెండు దేశాలకు అనవసరంగా వెళ్లే వారు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని హితవు పలికాయి. ఒకవేళ భారతీయులు ఎవరైనా ఆ రెండు దేశాలకు వెళ్లాల్సి వస్తే అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటనల్లో చాలా అలర్ట్‌గా ఉండాలని సూచిస్తున్నాయి. ఫేమస్ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్' టర్కీ, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్తాన్‌లకు కొత్త బుకింగ్‌లను కొన్నిరోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించి కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ తాజాగా ఒక ప్రకటనను విడుదల చేశారు. అజర్‌బైజాన్, టర్కీ, ఉజ్బెకిస్తాన్ దేశాలకు అనవసరమైన ప్రయాణాలను ప్రస్తుతం విరమించుకోవాలని పేర్కొన్నారు. మరోవైపు ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అచ్చం ఇలాంటి సూచనలే చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, దాని తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు మరింత అలర్ట్‌గా ఉండాలని కోరింది. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని హితవు పలికింది. ఈ రెండు దేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకునే ముందే తాజా ట్రావెల్ అడ్వైజరీలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్ మై ట్రిప్ ఫౌండర్ నిషాంత్ ట్వీట్ చేశారు. అదే సమయంలో ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే ఈ రెండు దేశాలకు చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని ట్రావోమింట్ తేల్చి చెప్పింది. అయితే అత్యవసర పరిస్థితుల్లో మాత్రం ఎమర్జెన్సీ ఫ్లైట్ బుకింగ్‌లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. మరోవైపు.. పాకిస్తాన్‌తో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్‌లో కూడా పలు రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లపై తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ సహా సరిహద్దు రాష్ట్రాల్లోని హోటల్ బుకింగ్‌లను కస్టమర్లు భారీగా రద్దు చేసుకుంటున్నట్లు హోటల్ ప్రతినిధులు తెలిపారు. భద్రత దృష్ట్యా పర్యాటకులు ఆయా రాష్ట్రాల్లో పర్యటించేందుకు భయపడుతుండటంతో బుకింగ్‌లు రద్దు అవుతున్నాయని పేర్కొంటున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ప్రయాణాలపై కూడా ప్రభావం చూపుతున్నాయని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న దేశాలకు ట్రావెల్ సంస్థలు బుకింగ్‌లు నిలిపివేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# సైన్యానికి మద్దతుగా భారతం



**హైదరాబాద్, మే 10, ( వెలుతురు)**

భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతల వేళ.. భారత సైన్యం చూపుతున్న ధైర్య సాహసాలు, జవాన్ల పరాక్రమాలను యావత్ దేశం కీర్తిస్తోంది. శత్రు దేశం గడ్డ మీదకు వెళ్లి మరీ మనోళ్లు చూపుతున్న సత్తాను కొనియాడుతోంది. భారత సైన్యం శక్తిని తట్టుకోలేక.. సరిహద్దుల్లో కాల్పులకు తెగబడుతున్న శత్రు మూకలను బోర్డర్?లో నిలిపేస్తున్న జవాన్ల కోసం ప్రముఖులు ఉడతాభక్తిగా విరాళంగా అందిస్తున్నారు. భారత్– పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో శత్రుమూకల కుట్రలను భగ్నం చేస్తూ జాతి రక్షణ కోసం సరిహద్దుల్లో సైనికుల పోరాడుతున్నారు. ప్రతి భారతీయుడు గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా పడుకునేందుకు.. నిద్రాహారాలు మాని.. జాతి రక్షణే పరమావధిగా, ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాటం చేస్తున్న జవాన్లకు దేశం మొత్తం మద్దతుగా నిలుస్తోంది. వారి కోసం పలు రంగాల్లోని ప్రముఖులు ఒక్కొక్కరుగా కదిలి వస్తున్నారు. పాక్ దుస్సాహసంపై విరోచితంగా పోరాడుతన్న భారత సైన్యానికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కి తెలంగాణ ప్రజాప్రతినిధులందరూ ఒక నెల జీతాన్ని విరాళంగా అందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా ఒక నెల జీతాన్ని విరాళంగా ఇవ్వాలని కోరారు. భారత సైన్యానికి విరాళాల రూపంలో తమ వంతు సాయం చేసేందుకు సినీ నిర్మాత అల్లు అరవింద్ ముందుకు వచ్చారు. సింగిల్ మూవీ కలెక్షన్స్ నుంచి కొంత భాగాన్ని భారత సైనికులకు విరాళంగా ఇస్తున్నామని ప్రకటించారు. హీరో విజయ్ దేవరకొండ కూడా రాబోయే కొన్ని వారాల పాటు తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాల్లో వచ్చే లాభాల్లోని కొంత వాటాని భారత సైన్యానికి విరాళం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు మేడ్ ఫర్ ఇండియా అంటూ తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. అటు మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని ట్రక్ ఆపరేటర్లు, రవాణా సంఘాలు భారత సైన్యానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి 7.5 లక్షల ట్రక్కులను ఉచితంగా పంపడానికి ముందుకొచ్చాయి. ఈ మేరకు మధ్యప్రదేశ్ ట్రక్ ఆపరేటర్, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదకి ఒక లేఖ రాసింది.

# దేవరకొండ నుంచి జమ్మూకు...

## కుటుంబం కోసం నేను.. దేశం కోసం నా సోదరులు

**మహబూబ్ నగర్, మే 10, ( వెలుతురు)**

ఇప్పటికి కూడా మన దేశంలో చాలా కుటుంబాలు తమ పిల్లలను ఆర్మీకి పంపాలంటే ఇష్టపడరు. నిత్యం ప్రమాదాలతో చెలగాటం వద్దు అనుకుంటారు. ఉన్నంత కాలం బిడ్డలు తమ కళ్ల ముందే ఉంటే చాలనుకుంటారు. మరి అందరూ అలా ఆలోచిస్తే దేశ భద్రత ఎలా.. ఈ రోజు.. ఈ క్షణం మన ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు కారణం సరిహద్దులో ఉన్న సైనికులు.. వారిని దేశ రక్షణ విధులకు పంపిన కుటుంబాల త్యాగం. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వల్ల భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డలకు వీర తిలకం దిద్ది యుద్ధభూమికి సాగనంపుతున్నారు కొందరు మాతృమూర్తులు. కన్నవాళ్లని, కడుపునపుట్టిన వాళ్లని వదిలి దేశసేవ కోసం విధులకు హాజరవుతున్న ఆర్మీ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నారు. ఆ వివరాలు..నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గొరిట గ్రామంలో సుమారు 42 మంది ఆర్మీ జవాన్లున్నారు. వారితో పాటు మండలంలో మరో ఇరవై మంది జవాన్లు ఉన్నారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భారత్–పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడతో.. గ్రామంలోని ఆర్మీ కుటుంబాల స్పందన తెలుసుకోగా అందరి నోటా ఒకే మాట



'దేశం కోసం దేనికైనా సిద్ధం' అంటున్నారు. వారి కుటుంబ సభ్యులు దేశ రక్షణలో ఉంన్నారని గర్వంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు ప్రస్తుత పరిస్థితి మీద స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొరిట గ్రామానికి చెందిన మతీన్ కుంటుంబం ఇద్దరు ఆర్మీ జవాన్లు ఉన్నారు. అన్నాతమ్ముళ్లు.. ఆర్మీజవాన్లు నదీమోద్దీన్, సమీరోద్దీన్‌లు ఆర్మీ జవాన్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితిపై మతీన్ స్పందిస్తూ.. ముష్కరులకు మద్దతిస్తూ.. ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పి తీరాల్సిందే. భారత్ పేరు వింటేనే భయపడేలా చేయాలి. మా అన్న, తమ్ముడు ఇద్దరు ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు మాకు తెలిజేస్తూనే ఉన్నారు. మమ్మల్ని కన్నవాళ్లకు నేను అండగా ఉంటే.. కోట్లాదిమంది భారతీయులకు రక్షణగా మా అన్న, తమ్ముడున్నారు అంటూ గర్వంగా చెప్పుకొచ్చాడు మతీన్. ఇక గొరిట గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆర్మీ జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా అతడి తల్లి మాట్లాడుతూ.. పహల్గాం దాడి అమానవీయం. ఇక ఏమాత్రం దయచూపకుండా ఉగ్రవాదులను ఏరిపారేయాల్సిందే. దేశ రక్షణకోసమే నా కుమారుడు వెళ్లాడు. ఈ భూమ్మీద ఎవరి ప్రాణాలు శాశ్వతం కావు.. బతికి ఉన్నప్పుడు ఏంచేశామన్నదే ముఖ్యం. నా కొడుకు జమ్మూ కశ్మీర్‌లో జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. మనదేశంవైపు కన్నెత్తి చూసేవాడెవడైనా సరే వదిలిపెట్టకూడదు అని చెప్పుకొచ్చారు. వీరే కాదు గ్రామంలోని ఏ ఆర్మీ జవాను కుటుంబాన్ని కదిలించినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. మా పిల్లలు దేశ రక్షణ విధుల్లో ఉన్నారంటూ గర్వంగా చెబుతున్నారు. వీరి దేశభక్తికి ప్రతి ఒక్కరు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్రం పారా మిలిటరీ బలగాల సెలవులు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొత్ర,తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, వెల్దండ మండలం, కొత్ర గ్రామానికి చెందిన అయిల మహేశ్‌గౌడ్ అనే జవాను సెలవులకు మధ్యలోనే విధులకు వెళ్లడానికి రెడీ అయ్యాడు. ఆర్మీలో నాయక్‌గా విధులు నిర్వహిస్తున్న మహేశ్‌గౌడ్ చైనా, పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతం అస్సాంలో కొంత కాలంగా పని చేస్తున్నారు. ఏప్రిల్ 19 నుంచి మే 19 వరకు నెల రోజుల పాటు సెలవులపై వచ్చారు. సెలవులు రద్దవ్వడంతో.. తిరిగి విధుల్లో చేరడానికి వెళ్తూ.. తన బిడ్డలను హత్తుకున్న దృశ్యం అందరిని ఆకర్షిస్తుంది.

# రైతులకు చేదు ఇచ్చిన మామిడి



**మహబూబ్ నగర్,మే 10, ( వెలుతురు)**

మధుర ఫలమైన మామిడి, రైతులకు చేదు ఫలాన్ని ఇచ్చింది. తలెత్తుకునేలా చేస్తుందనుకున్న ఫలరాజు వాళ్ల కుత్తుకలపై అప్పులకత్తిని తెచ్చిపెట్టింది. ఫిబ్రవరి నెలలోనే ప్రతికూల వాతావరణంతో పూత, పిందెలు రాలిపోగా, మిగిలిన కాయలు ఇప్పుడు వడగండ్ల వానతో నేలపాలయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 13,468 ఎకరాల్లో మామిడి తోటలు సాగు కాగా, అందులో 1200 ఎకరాలు ఈదురు గాలులు, వడగండ్లతో ధ్వంసమయ్యాయిఅధికారులు పెట్టుకున్న దిగుబడి అంచనాలు తలకిందులయ్యాయి. 40,404 టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుందనుకుంటే, 16,161 టన్నులే చేతికొచ్చాయి. రైతులు సుమారు రూ. 85లక్షల ఆదాయాన్ని కోల్పోయారు. వచ్చిన కొద్దిపాటి మామిడి కాయలను అమ్ముకుందామంటే మార్కెట్ సౌకర్యం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జిల్లాలో ప్రధానంగా బంగినపల్లి, తోతాపురి, హిమాయత్, అల్ఫాన్సా, సువర్ణరేఖ, నీలం, దషేరి, రసాలు వంటి మామిడి రకాలు ఉత్పత్తి అవుతుంటాయితెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సగటున 43.8 టన్నుల మామిడి దిగుబడికి జిల్లా ఊతంగా నిలుస్తోంది.

సాధారణంగా ఏటా మార్చిలో మొదలయ్యే మామిడి సీజన్ జూన్ వరకూ సాగుతుంది. అందులో ఏప్రిల్, మే నెలల్లో మామిడి మార్కెట్ కళకళలాడుతూ ఉండేది. అయితే ఈ సారి పరిస్థితి అలా లేదు. కాసిన కొద్దిపాటి కాయల్లో సగానికిపైగా వడగండ్ల వానతో నేలరాలిపోయాయి. ఎకరానికి 3.5 టన్నుల మామిడి దిగుబడి అంచనాకు 1.5 టన్నుల పంటే వచ్చింది. కొందరు రైతులు కాయలను చెట్లకే వదిలేశారు. జిల్లా నుంచి కొత్తపేట మార్కెట్ తో పాటు రంగారెడ్డి జిల్లా కోహెడ, వరంగల్, జగిత్యాల జిల్లా కోరుట్ల మార్కెట్లకు మామిడిని తరలిస్తుంటారు. అక్కడ మార్కెట్లో చాలా వరకూ అమ్ముడుపోగా, మిగిలిన సరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలకు ఎగుమతి అవుతుంది. ఇప్పటికే కొన్ని రకాలు కోతకొచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఏం చెయ్యలేకపోతున్నామని రైటతులు ఆవేదన చెందుతున్నారు. కొందరి తోటల్లో కాయలు దాదాపుగా పక్వానికి వచ్చి చెట్లకే పండిపోతున్నాయి. ?మామిడి తోటలను గుత్తకు తీసుకున్న సంతోషం సగం పంట వడగండ్లతో నాశనం కావడంతో ఆవిరైంది. ఇప్పుడు కరోనా కారణంగా పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయాం. ఎలా గట్టెక్కాలన్నది మాకు అర్థం కావడం లేదు.' అంటూ హుస్నాబాద్, అక్కన్నపట, కోహెడ మండలాల్లో తోటలను లీజుకు తీసుకున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రూ. 50వేల చొప్పున పెట్టుబడి పెట్టినట్టు వారు చెబుతున్నా కొందరు రైతులు ఇంకా తమకు డబ్బులు ఇవ్వలేదంటున్నారుజిల్లాలో మామిడి రైతులు తమ పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి అనేక ఆటంకాలున్నాయి. మామిడిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన ప్రభుత్వ కోల్డ్ స్టోరేజీలు లేవు. ప్రయివేటు కోల్డ్ స్టోరేజీలు రెండు ఉన్నాయి. ఒకటి సిద్దిపేట, మరొకటి ములుగులో ఉంది. బడా కాంట్రాక్టర్లే వీటిని వినియోగిస్తున్నారు. మామిడి రైతులు, ఎగుమతిదారులు, ఇతర అనుబంధ ఉత్పత్తుల తయారీలో ఉన్న వేలాది మంది ఆందోళనలో ఉన్నారు. ఏం జరుగుతోందో తెలియక సతమతం అవుతున్నారు. ప్రభుత్వమే మామిడి దిగుబడిని కొనుగోలు చేసి అమ్మకాలు చేపట్టాలని ఎప్పటి నుంచో రైటతులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతున్న కమలాలు, యాపిల్స్ వంటి వాటి కొనుగోళ్లకు ఇక్కడి మార్కెట్లో ఆటంకాలు లేవని, ఇక్కడ పండిస్తున్న మామిడికి మార్కెట్ లేకపోవడం బాధకరమంటున్నారు. ప్రభుత్వాల ప్రకటనలకు చేతలకు పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాజీ మంత్రి హరీశ్ రావు బెనిషాన్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని మామిడికాయలను కొనుగోలు చేస్తామని ప్రకటించారు.

నంగునూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఈ విషయాన్ని చెప్పారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తరుణంలో కోల్డ్ స్టోరేజీలు ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండపోవని చెబుతున్నారు. మామిడితో పచ్చళ్లు పెద్ద స్థాయిలో తయారుచేస్తూ ఉంటారు. ఏటా ఈ సీజన్‌లో పచ్చళ్లు తయారు చేసి, మిగిలిన కాలమంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో అమ్మకాలు సాగించేవారు అనేకమంది ఈ జిల్లా గడ్డ మీద ఉన్నారు. ఆంధ్రులు పెంపొందించిన ఆవకాయతో అనుబంధం ఉండనే ఉన్నది. మామిడి తాండ్ర పరిశ్రమ కూడా జిల్లాలో అక్కడక్కడా మొదలవుతోంది. ఇక మామిడితో జామ్ వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఉన్నాయి.

# పాకిస్తాన్ ఆర్మీకి చుక్కలు చేపిస్తున్న బీఎల్ఏ

**లాహోర్, మే 10, ( వెలుతురు)**

భారతదేశంతో తూర్పు సరిహద్దులో ఉద్రిక్తత మధ్య, పాకిస్తాన్ ఇప్పుడు పశ్చిమ సరిహద్దులో కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బలూచిస్తాన్‌లో స్వాతంత్ర్యం కోరుతూ బలూచ్ తిరుగుబాటుదారులు పాకిస్తాన్ భద్రతా దళాలపై దాడులను ముమ్మరం చేశారు. బలూచిస్తాన్‌లోని ఐదు చోట్ల యోధులు పాకిస్తాన్ సైన్యంపై మెరుపు దాడి చేశారు. పాక్ ఆర్మీ స్థావరాలలో క్వెట్టా, ఉతల్, సోహ్‌బత్‌పూర్, పంజ్‌గుర్ ఉన్నాయి. మీడియా కథనాల ప్రకారం, కనీసం మూడు ప్రధాన సాయుధ బలూచ్ గ్రూపులు ప్రావిన్స్‌లోని అనేక ప్రాంతాలపై నియంత్రణను ప్రకటించుకున్నాయి. రెండు రోజులుగా బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ సైన్యం, తిరుగుబాటు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణల సందర్భంగా అనేక పేలుళ్లు, కాల్పుల సంఘటనలు సంభవించాయి. సోషల్ మీడియాలో షేర్ అవుతున్న చిత్రాలు, వీడియోలలో, పాకిస్తాన్ జాతీయ జెండాను తొలగించి, బలూచ్ జెండాను చాలా చోట్ల ఎగురవేశారు, బలూచ్ తిరుగుబాటుదారులు క్వెట్టాలో ఫైజాబాద్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి చేయగా, సిబిలోని ఆర్మీ క్యాంప్‌పై గ్రెనేడ్‌లతో దాడి చేశారు. గురువారం నాడు, క్వెట్టాలో నాలుగు వేర్వేరు ప్రదేశాలలో గుర్తు తెలియని సాయుధ దుండగులు దాడులు చేశారు. బలూచిస్తాన్ స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 'రేడియో జ్రుంబేష్ ఇంగ్లీష్' ప్రకారం, బలూచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్ దళాలు, వారి మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకుని కెచ్, మస్తుంగ్, కాచిలలో కనీసం ఆరు మెరుపు దాడులు నిర్వహించింది. ఈ మేరకు బలూచ్ రచయిత మీర్ యార్ బలూచ్ సోషల్ మీడియా X ఖాతాలో పేర్కొన్నారు. బలూచ్




ప్రజలు ఇప్పుడు తమ సొంత జెండాలను ఎగురవేసి పాకిస్తాన్ జెండాలను తొలగిస్తున్నారన్నారు. ప్రపంచం తమ దౌత్య కార్యకలాపాలను పాకిస్తాన్ నుండి ఉపసంహరించుకుని స్వతంత్ర బలూచిస్తాన్‌కు తరలించాల్సిన సమయం ఆసన్నమైందని మీర్ యార్ బలూచ్ పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం, పాక్ సైన్యం బలూచిస్తాన్ పై నియంత్రణ కోల్పోతున్నాయని పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రి షాహిద్ ఖాకాన్ అబ్బాసి చేసిన ప్రకటన తర్వాత ఈ దాడులు జరిగాయి. భద్రతా దళాలు లేకుండా సీనియర్ ప్రభుత్వ అధికారులు బలూచిస్తాన్‌లో ప్రయాణించలేరని కూడా ఆయన అన్నారు. ఇదిలావుంటే, కెచ్ జిల్లాలోని దష్టక్ ప్రాంతంలో బిఎల్ఎ ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్డ్ ఐఇడితో పాకిస్తాన్ సైన్యానికి చెందిన బాంబు నిర్వీర్యం బృందాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసి ఒక సైనికుడిని చంపారు. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు పాకిస్తాన్ ప్రతిస్పందించడంలో బిజీగా ఉన్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ ఆపరేషన్ కింద, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం లక్ష్యంగా దాడులు నిర్వహించింది. అప్పటి నుండి, పాకిస్తాన్ అనేక డ్రోన్, రాకెట్ దాడులను విఫలం చేసింది.

# సరిహద్దు రాష్ట్రాల్లో హై అలెర్ట్..


**న్యూఢిల్లీ, మే 10, ( వెలుతురు)**
పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య మొదలైన ఉద్రిక్త పరిస్థితులు, ఆపరేషన్ సిందూర్' తర్వాత మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఈ పరిస్థితులు రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణాన్ని నెలకొల్పాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత్ ఆర్మీ దాడి చేసిన సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులను అంతం చేసింది. దీంతో భారత్‌పై పాక్ కూడా ప్రతికార దాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో 15 సైనిక స్థావరాలపై పాక్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది. అప్రమత్తమైన భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది.ఇక తాజాగా జమ్మూ ఎయిర్‌పోర్ట్‌పై పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి దిగింది. అప్పటికే సిద్ధంగా భారత సైన్యం ప్రత్యర్థి డ్రోన్లు, రాకెట్లను సమర్థవంతంగా అడ్డుకొని కూల్చివేసింది. ఈ నేపథ్యంలో జమ్ము నగరం మొత్తం విద్యుత్ అంతరాయం కలిగింది. శత్రు సేనల నుంచి వస్తున్న డ్రోన్లను ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో భారత సైన్యం కూల్చివేసింది. కొన్ని రాకెట్లను కూడా కూల్చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్-పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. గుజరాత్ సముద్ర తీరం వెంబడి భద్రత అప్రమత్తం చేసింది. ఢిల్లీ, హర్యానా, బెంగాల్‌లో రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేసింది.




పోలీసులు, పాలనాధికారుల, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులు రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఇవ్వడం కుదరదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సిద్ధంగా ఉండాలని ఉద్యోగస్తులకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి. స్కూళ్లను కాలేజీలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీగా భద్రత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హమీపుర్, ఉనా, బిలాస్‌పుర్ భద్రతను పెంచింది. వీటితో పాటు సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల దగ్గర తనిఖీలను ముమ్మరం చేసింది. దేశంలో యుద్ధ వాతావరణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరికలు జారీ చేసింది. అనవసర ప్రయాణాలు చేయొద్దని, అనవసరంగా బయటకు రావొద్దని సూచనలు జారీ చేసింది.పాక్ సరిహద్దుల్లో కీలక ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో పూర్తిగా యుద్ధవాతావరణం నెలకొంది. ముఖ్యంగా జమ్ము, రాజోరీ, ఉధంపూర్, శ్రీనగర్ ప్రాంతాలను చీకట్లు కమ్ముకున్నాయి. జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ వేసిన మిసైల్స్‌ను భారత సైన్యం ఆకాశంలోనే పేల్చేసింది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో బోర్డర్‌కు దగ్గరగా ఉన్న జిల్లాల్లో కఠినమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రత్యేక నిఘా, బ్లాకౌట్‌లు అమలు చేస్తోంది. ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజిల్కా, అమృత్‌సర్, గుర్దాస్‌పూర్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

# పాకిస్తాన్ ప్రధాని పరార్...?

**ఇస్లామాబాద్, మే 10, ( వెలుతురు)**
భారత్ దెబ్బకు పాకిస్థాన్ చేతులు ఎత్తేసింది. ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్ తుక్కుతుక్కు అయినట్టు సమాచారం. ఈ దాడులను తట్టుకోలేక భారత్‌ను ఎదుర్కోలేక పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ దేశం విడిచి పోరిపోవడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ప్రత్యేక చార్టెడ్ ఫ్లైట్‌లో దేశం విడిచి వెళ్లిపోయేందుకు ఆయనకు సహాయక సిబ్బంది హెల్ప్ చేస్తున్నట్టు పాకిస్థాన్ నుంచి వార్తలు వస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో పాకిస్తాన్ చేసిన క్షిపణి, డ్రోన్ దాడులను భారతదేశం భగ్నం చేసింది. దీని తరువాత, భారతదేశం కూడా ప్రతీకారం తీర్చుకునేందుకు లాహోర్, కరాచీతో సహా అనేక ప్రదేశాలలో డ్రోన్ దాడులను నిర్వహించింది. భారతదేశ ప్రతీకార చర్యతో భయపడి PAK మరోసారి అబద్ధాలు చెప్పింది.ఇస్లామాబాద్‌లో, పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పాకిస్తాన్ పఠాన్‌కోట్, జైసల్మేర్, శ్రీనగర్‌లపై దాడి చేసిందని ఆరోపిస్తూ భారత మీడియా ప్రచారం చేసిన నిరాధారమైన, బాధ్యతారహిత ఆరోపణలను పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తిగా తిరస్కరిస్తోందన్నారు. ఈ వాదనలు పూర్తిగా నిరాధారమైనవి, రాజకీయంగా ప్రేరేపితమైనవిగా చెబుతోంది. పాకిస్తాన్‌ను కించపరిచే లక్ష్యంతో నిరాధారమైన ప్రచార చేస్తున్నారని ఆరోపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు భారతదేశాన్ని ఒప్పించి సంయమనం పాటించేలా సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఎటువంటి విశ్వసనీయ దర్యాప్తు లేకుండా పాకిస్తాన్‌పై పదేపదే ఆరోపణలు చేయడం దురాక్రమణకు ఒక సాకు మాత్రమేనని



అంటోంది. తమ ప్రాంతాన్ని మరింత అస్థిరపరచడానికి ఉద్దేశపూర్వక వ్యూహాన్ని పన్నుతున్నట్టు ఆరోపిస్తోంది. ఇటువంటి చర్యలు శాంతికి, ముప్పు కలిగించడమే కాకుండా, రాజకీయ, సైనిక ప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ఉపయోగించుకోవాలనే కోరికను కూడా ప్రతిబింబిస్తాయి అని ఏడుస్తోంది. ఈ ప్రమాదకరమైన ప్రవర్తనపై అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలని, భారతదేశం సంయమనం పాటించి బాధ్యత వహించాలని కోరుతున్నామని పాకిస్తాన్ తెలిపింది. తప్పుడు సాకుతో ఏదైనా చేస్తే పూర్తి సన్నద్ధతో ఎదుర్కొంటామని గాంభీర్యానికి పోతోంది. పాకిస్తాన్ అప్రమత్తంగా ఉందని, శాంతికి కట్టుబడి ఉందని, కానీ రెచ్చగొట్టడానికి, బెదిరించడానికి లేదా తప్పుదారి పట్టించడానికి చేసే ప్రయత్నాలకు భయపడదని ఆయన అన్నారు. దురాక్రమణ చర్యలకు ప్రతిస్పందించే హక్కు పాకిస్తాన్‌కు ఉందని ఈ ఆరోపణలను తీవ్రంగా తిరస్కరించామమన్నారు.

# చర్చానీయంగా జగన్ కామెంట్స్

**గుంటూరు, మే 10, ( వెలుతురు)**
ఎక్కడ ఉన్నా.. ఎవ్వర్నీ వదలబోం.. పార్టీ నాయకుల సమావేశంలో జగన్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్న పోలీసుల పేర్లు రాసిపెట్టండి అని జగన్ చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది'మన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. ఎవ్వరినీ వదలం.. సప్త సముద్రాల అవతల ఉన్నా విడిచిపెట్టం.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం' అని వైసీపీ చీఫ్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కామెంట్స్‌పై ఇప్పుడు ఏపీ పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.'కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు.. కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తా. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్నది దుర్మార్గం. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో.. రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు' అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.'ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను చూశాక నేను ఒకటే చెబుతున్నాను.. ఇప్పుడు బాధపడుతున్న కార్యకర్తలకు పూర్తి న్యాయం చేస్తాను. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే.. ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు' అని జగన్ వ్యాఖ్యానించారు'ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటారు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము' అని జగన్ స్పష్టం చేశారు.జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు.. అటు రాజకీయ నాయకుల్లో.. ఇటు పోలీసు వర్గాల్లో చర్చకు దారితీశాయి. గతంలో కూడా జగన్ కొందరు పోలీసు అధికారుల పేర్లు చెప్పిమరీ వార్నింగ్ ఇచ్చారు. కానీ.. నేరుగా పేర్లు రాసిపెట్టండి.. తర్వాత వాళ్ల సంగతి చెబుదాం అని ఎప్పుడూ అనలేదు. దీంతో పోలీసుల్లో జగన్ కామెంట్స్‌పై చర్చ జరుగుతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు దీనిపై చర్చించుకుంటున్నారు.జగన్ చేసిన ఈ కామెంట్స్ వైసీపీలో జోష్ నింపాయని.. ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. 'వాస్తవానికి క్షేత్ర స్థాయిలో మా పార్టీ కార్యకర్తలు, నాయకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామందిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్నీ జగన్ దృష్టికి తీసుకెళ్లాం. వారికి మనం అండగా నిలుద్దామని జగన్ హామీ ఇచ్చారు'

## పదేళ్ల నుంచి టీటీడీ ఉచిత వివాహాలు

**తిరుమల, మే 10, ( వెలుతురు)**
శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోవాలనుకుంటున్న వధూవరులకు శుభవార్త. శ్రీవారి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వధూవరులకు ఉచితంగా వివాహాలను జరిపిస్తుంది. తిరుమల పాప వినాశనం రోడ్డులోని కల్యాణ వేదికలో వివాహాలు జరిపిస్తున్నామని టీటీడీ తెలిపింది.పురోహితుడు, మంగళవాయిద్యాలతో పాటు పసుపు, కుంకుమ, కంకణాన్ని ఉచితంగా టీటీడీ అధిస్తుంది. అయితే, వివాహానికి కావాల్సిన సామాగ్రిని వధూవరులే తీసుకెళ్లాలి. వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి.. వారురాలేని పక్షంలో సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలని టీటీడీ పేర్కొంది. వివాహం అనంతరం రూ.300 ప్రత్యేక ప్రవేశం ద్వారా వధూవరులతో పాటు ఇరువురి తల్లిదండ్రులను కలిపి మొత్తం ఆరుగురిని ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. ఆరు లడ్డూలను ఉచితంగా కౌంటర్లలో అందిస్తారు. అయితే, వధువుకు 18ఏళ్లు, వరుడికి 21ఏళ్లు నిండి ఉండాలి.

ద్వితీయ వివాహాలు, ప్రేమ వివాహాలు నిర్వహించబోమని టీటీడీ పేర్కొంది.

స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఇలా..

వివాహం కోసం ttps://ttdevasthanams.ap.gov.in వెబ్ సైట్ ద్వారా స్లాట్ నమోదు చేసుకోవాలి.

వధూవరులు తమ తల్లిదండ్రుల వివరాలతో పాటు ఆధార్ కార్డులను అప్ లోడ్ చేయాలి.

బర్త్ సర్టిఫికెట్ లేదా పదో తరగతి మార్కుల జాబితా/టీసీ జతచేయాలి.

వివాహ తేదీ, సమయాన్ని నిర్ణయించుకుని అప్ లోడ్ చేయాలి. ఆ తరువాత ధ్రువీకరణ పత్రం జారీ అవుతుంది. ఆ పత్రాన్ని తీసుకొని వివాహ సమయానికి 6గంటల ముందు తిరుమల కల్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో వివరాలను పరిశీలించుకోవాలి.

కల్యాణ వేదిక వద్ద హిందూ వివాహ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వధూవరుల వయసు ధ్రువపత్రాలు, నివాస ధ్రువ పత్రం, పెళ్లి ఫొటో, పెళ్లి పత్రిక, కల్యాణ మండపం రశీదుతో పాటు అవివాహితులగా ఉన్నట్లు స్థానిక తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.

ఇతర వివరాలకు 0877-2263433 నంబర్ ను సంప్రదించవచ్చు.2016 నుండి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కల్యాణ వేదిక వద్ద టీటీడీ ఉచితంగా వివాహాలు నిర్వహిస్తూ వస్తోంది. ఇప్పటి వరకు 26,214 వివాహాలు జరిపించినట్లు టీటీడీ తెలిపింది.

## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

- స్పీకర్ అయ్యన్నపాత్రుడుప్రకటన



**అమరావతి,మే10( వెలుతురు):**
దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

## సరిహద్దు ఉద్రిక్తతలతో రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

**హైదరాబాద్,మే10( వెలుతురు):**
భారత్ - పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు. ప్రయాణికుల భద్రతతో పాటు ఆస్తులపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లైన సికింద్రాబాద్, కాచిగూడలో భారీగా భద్రతను పెంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల సంఖ్యను సైతం పెంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలను మూసి వేయడంతో రైల్వేస్టేషన్లకు ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. దీంతో భద్రత కోసం ప్రత్యేక బలగాలను మోహరించినట్లు- చెప్పారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నామని సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు.

## పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు

- తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్



**గౌహతి,మే10( వెలుతురు):**
పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడాన్నికాంగ్రెస్ తప్పు పట్టింది. భారత్ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా రుణం ఇవ్వడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇలాంటి తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ స్పందించారు. పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడం షాక్‌కు గురి చేసిందన్నారు. 'పహల్గాం దాడి తర్వాత -ూఉ 1 బిలియన్ డాలర్ల రుణం ఆమోదించడం షాకింగ్‌గా అనిపించడంతో పాటు నిరాశకు గురిచేసింది. ఈ రుణం పాకిస్థాన్‌లో శాశ్వత సైనిక పాలనకు దారితీసేందుకే దోహదం చేస్తుంది' అని గౌరవ్ గొగొయ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ఈ విషయంపై స్పందించారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణానికి వ్యతిరేకంగా భారత్ ఓటు- వేయాలని ఏప్రిల్ 29న కాంగ్రెస్ డిమాండ్ చేసిందన్నారు. కానీ, భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, ఓటింగ్‌లో పాల్గొని వ్యతిరేకంగా ఓటు- వేస్తే బలమైన సందేశం వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నాయకులు జైరాం రమేశ్, పవన్ ఖేరాలకు కౌంటర్ ఇచ్చారు. వీరు పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి బెయిలౌట్‌పై ప్రచారంలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. తప్పుడు సమాచారంతో దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

## గ్రానైట్ పలకల లారీ బోల్తా - ముగ్గురు మృతి

**గుంటూరు,మే10( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బాపట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(25), తాళ్లూరి ప్రభుదాస్(37), నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేం(26)గా గుర్తించారు. మార్టూరు నంపచి గుంటూరుకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు


**హైదరాబాద్,మే10( వెలుతురు):**



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు లేదా మూడు డిగ్రీలు తక్కువ ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు- గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు(శ) పడతాయని సూచించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కి.మీ. నుంచి 50 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది.

# ప్రదీప్ రంగనాథన్..
# డ్యూడ్ మూవీ

తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు- బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా -టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ -టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇం-టె-న్స్ లుక్‌లో దర్శనమిచ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. -టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్-టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ద్విభాషా ప్రాజెక్ట్ కోసం యంగ్ అండ్ టాలెం-టె-డ్ టీ-మ్‌ను రంగంలోకి దింపింది. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో రైజింగ్ స్టార్ సాయి అభ్యంకర్ లీడ్ చేస్తుండగా, సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి హ్యాండిల్ చేస్తున్నాడు. ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు, ఎడిటింగ్‌ను బరత్ విక్రమన్ స్టీర్ చేస్తున్నారు, సినిమా విజువల్ వరల్డ్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడానికిప్రస్తుతం షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. దీపావళికి ఆడియన్స్‌కు కిక్కిచ్చే ఎంటర్-టైనర్ ఇవ్వడానికి టీ-మ్ ఫుల్ స్పీడ్‌లో వర్క్ చేస్తోంది. 'డ్యూడ్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ లాంగ్వేజెస్‌లో రిలీజ్ కానుంది.






## నాకు తెలియకుండానే హీరోను చేశారు

### శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్ మూవీపై వెన్నెల కిషోర్



తాను హీరో అని తనకే తెలియకుండా ఒక సినిమా చేసినట్లు- వెన్నెల కిషోర్ చెప్పుకొచ్చాడు. అసలు విషయం ఏమిటంటే, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాలో హీరో వెన్నెల కిషోర్ అని ముందు నుంచి సినిమా టీం చెబుతూ వచ్చింది. అంతేకాక, వెన్నెల కిషోర్ ప్రమోషన్స్‌కి ఎందుకు రాలేదు అంటే, అది ఆయన్ని అడగాలంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. ఈ విషయం మీద వెన్నెల కిషోర్ స్పందించాడు. నాకు నేను ఈ సినిమాలో హీరో అనే సంగతి తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను. ఎందుకంటే కొంతమంది కథ మొత్తం అడిగితే ఫీల్ అవుతున్నారు. కాబట్టి నా వరకు ట్రాక్ చెప్పమన్నాను, చెప్పారు. ఏడు రోజుల డేట్స్ ఇచ్చాను, షూట్ చేశాను. తర్వాత ఇంకొన్ని ఎమోషనల్ సీన్స్ యాడ్ చేయాలన్నారు. వెళ్లి నటించి వచ్చాను. సినిమా రిలీజ్ సమయంలో నేను హీరో అని పోస్టర్ వేస్తే ఆశ్చర్యపోయాను. అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు ముందు చెప్పినప్పుడు ఆ సినిమాలో వేరే హీరో ఉన్నాడు, అతనికి జంటగా అనన్య నాగాళ్ల నటిస్తుందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇది నాకు తెలియకుండా జరిగింది. ముందే నాకు దర్శక నిర్మాతలు నేనే హీరోనని చెప్పి ఉంటే, అప్పుడు నేను ప్రమోషన్స్‌కి కూడా వచ్చి ఉండేవాడినేమో అంటూ ఆయన మాట్లాడారు.

# దశాబ్దాల బాధకు ఇది సమాధానం

### యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్

పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. -టె-ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు-న్నాం. ఇలాంటి -టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ.

## మరోమారు విజయ్,రష్మికల జోడీ



విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ (÷ుశా ఉ।÷ఎ।సశుశ) కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 - 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు - శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు-గా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు- తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు- తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు- ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.

# బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్..!

'ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో యూనిఫాం ధరించి.. రైఫిల్ పట్టుకొని నుదుటన సిందూరం పెట్టుకుంటోన్న మహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు. ప్రస్తుతం భారత్ - పాక్‌ల మధ్య జరుగుతోన్న ఉద్రిక్తతలను, పహల్గాం సంఘటనను ఈ చిత్రంలో చూపనున్నట్లు- స్పష్టమవుతోంది.

త్వరలోనే ఇందులో నటించనున్న నటీ-నటు-ల వివరాలను వెల్లడించనున్నారు. ఉగ్రవాద లోకానికి వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా తీసేందుకు సినీ దర్శక నిర్మాతలు పోటీ-పడ్డారు. ఈ పేరును ప్రకటించినప్పుడే సుమారు 15 నిర్మాణ సంస్థలు దీనికోసం రిజిస్టర్ చేసుకున్నాయి. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో జీ స్టూడియోస్, టీ--సిరీస్ లాంటి కొన్ని బాలీవుడ్ బడా నిర్మాణసంస్థలు కూడా ఈ పేరు కోసం పోటీ-పడుతూ దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.



# సరిహద్దు ఉద్రిక్తతలతో విద్యార్థుల ఆందోళన

- కేంద్రమంత్రి బండి చొరవతో స్వస్థలాలకు పయనం



**శ్రీనగర్, మే10( వెలుతురు):**
భారత్–పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్‌లోని షేర్–ఇ–కశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందులో 300 మందికిపైగా విద్యార్థులు ఉండగా.. వీరిలో పలువురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల మోతతో ఆందోళన చెందుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఏపీ, తెలంగాణ విద్యార్థులు లేఖ రాశారు. దీంతో కేంద్ర మంత్రి తక్షణమే స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో మాట్లాడారు. సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి దిల్లీకి పంపించారు. అక్కడి నుంచి స్వస్థలాలకు చేరుకోనున్నారు.

# ఉద్రిక్తతలకు తోడు నీటికటకట

- ఎయూ హాస్టళ్లు తాత్కాలిక మూసివేత




**విశాఖపట్టణం, మే10( వెలుతురు):**
భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఓవైపు పాకిస్తాన్.. జనావాసాలను టార్గెట్ చేస్తూ కాల్పులు జరుపుతోంది.. మరోవైపు డ్రోన్లతో భారత్‌పై దాడి చేస్తుండగా.. డ్రోన్లను కూల్చివేస్తూనే.. పాక్ కాల్పులను తిప్పికొడుతోంది భారత్.. ఇంకోవైపు.. పాకిస్తాన్‌పై విరుచుకుపడుతోంది.. అయితే, ఈ పరిస్థితుల నేపథ్యంలో విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో శనివారం నుంచి హాస్టళ్లను వర్సిటీ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భారత్–పాక్ యుద్ధం కారణంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పరీక్షలు ముగిసిన వారు వెంటనే ఇళ్లకు వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. భద్రతా కారణాలతో పాటు నీటి ఎద్దడి, వార్షిక మరమ్మత్తుల కోసం కూడా హాస్టళ్లు మూసివేస్తున్నట్టు ఆంధ్రా యూనివర్సిటీ–రిజిస్ట్రార్ ప్రకటించారు.

# నా జీతమంతా అనాథ పిల్లలకే

**కాకినాడ, మే10( వెలుతురు):**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే నెల జీతాన్ని ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు.పరిపాలనలో తనదైన ముద్ర వేసేలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకెళ్తున్నారు. ఓవైపు తనకు కేటాయించిన శాఖలపై నిత్యం సమీక్షలు చేస్తూ.. అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు పలువురికి సాయం చేస్తూ తనలోని ఉదారతను చాటుకుంటున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని అనాథ పిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.దతాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా తన నెల వేతనాన్ని ఇచ్చేందుకు పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం అందించనున్నారు. మిగిలిన వేతనం కూడా వారి బాగోగులకే ఖర్చు చేయనున్నారు. ప్రతి నెలా వారి ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం తన బాధ్యత అని ఉద్ఘాటించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. "పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని చెప్పారు."పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను. అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఖర్చు చేయనున్నాం. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాం" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు.ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను.నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నగదును అందజేయగా.. మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా అందజేయనున్నారు. ఇకపై ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

# ఎన్టీఆర్ జిల్లాల్లో స్పోర్ట్స్ సిటీ

**విజయవాడ, మే10( వెలుతురు):**
విజయవాడ–గుంటూరు నగరాల మధ్య కృష్ణా నది తీరంలో 34వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తోన్న అమరావతి నగరంలో ఇక విజయవాడ పరిసర ప్రాంతాలు కూడా భాగం కానున్నాయి. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి అవసరమైన భూములు ఎన్టీఆర్ జిల్లాలో రైతుల నుంచి భూముల్ని సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో ఇక ఎన్టీఆర్ జిల్లా కూడా భాగం కాబోతోంది. కృష్ణానదిలో ఉన్న లంక భూముల్ని స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరించాలని భావించిన ప్రభుత్వం తాజాగా ఆ ప్రతిపాదనలు ఉపసంహరించుకుని ఎన్టీఆర్ జిల్లాలో భూములను సమీకరించేందుకు ప్రయత్నిస్తోంది. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఒకవైపు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూనే.. పనులు వేగవంతం చేయాలని చూస్తోంది. ఈనెల 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. అటు తరువాత నిన్ననే క్యాబినెట్ సమావేశం జరిగింది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధానిని మున్ముందు కదిలించలేని పటిష్ట స్థితిలోకి చేర్చాలని నిర్ణయించారు. పార్లమెంట్లో గెజిట్ విడుదల చేసి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు అమరావతి రాజధానికి అనుసంధానంగా అన్ని రంగాలను అభివృద్ధి చేయాలని కూడా భావిస్తున్నారు. అందులో భాగంగా స్పోర్ట్స్ సిటీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదికి దగ్గరగా ఉన్న ఓ నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకురావాలని భావిస్తోందిఅమరావతిలో క్రీడా పరంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వంకృతనిశ్చయంతో ఉంది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసి ప్రపంచంలోనే గుర్తింపు సాధించేలా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న త్రిలోచనాపురం, మూలపాడు, కోటికలపూడి, జమీమాచవరం గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో భూములు సేకరించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. స్పోర్ట్స్ సిటీ కోసం ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నారు. అంతకుముందు కృష్ణా నదిలో ఉన్న చిన్నలంక, పెదలంక దీవులను సైతం అధికారులు పరిశీలించారు. అవి వరదలకు మునిగిపోయే అవకాశం ఉండడంతో వాటిని వద్దనుకున్నారు. వాటికి దగ్గరలో ఉన్న ఈ నాలుగు గ్రామాలను తాజాగా ఎంపిక చేశారు.మూలపాడు లో ఇప్పటికే రెండు క్రికెట్ మైదానాలు ఉన్నాయి. ఈ ప్రాంతం స్పోర్ట్స్ సిటీకి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మూలపాడు నుంచి అమరావతికి గ్రాండ్ ఎంట్రన్స్ ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. కృష్ణానది మీదుగా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అందుకే ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నట్లు సమాచారం. మూలపాడు లోనే అంతర్జాతీయ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ఉంది. గురువారం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు చెప్పారు. త్వరలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం దిశగా అడుగులు పడనున్నాయి. ఈ స్పోర్ట్స్ సిటీతోపాటుగా అక్కడే దేశంలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఈ నాలుగు గ్రామాలు ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. వాటిని అమరావతి పరిధిలోకి తేవాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందే ఆయా గ్రామాల ప్రజల



అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే తాము అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ నాలుగు గ్రామాల ప్రజలు ఏకాభిప్రాయానికి వచ్చారు. స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అక్కడే ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండు వేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని కూడా భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఎందుకుగాను అధ్యయనం కోసం ఇటీవల మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఓ టీం గుజరాత్ లోని అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియాన్ని పరిశీలించింది.విజయవాడ నగరానికి అతి సమీపంలో ఉన్న వ్యవసాయ భూముల్ని కూడా రాజధానిలో వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాను కూడా అమరావతి రాజధాని పరిధిలో కలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అమరావతి నగరానికి కనెక్టివిటీ మొత్తం విజయవాడ మీదుగానే ఉంటుంది. హైదరాబాద్ నుంచి అమరావతి చేరుకోడానికి విజయవాడ వరకు ప్రయాణించాల్సి వస్తోంది.రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూముల్లో స్పోర్ట్స్‌సిటీ కోసం ప్రత్యేకంగా భూముల్ని కేటాయించే పరిస్థితులు లేకపోవడం ప్రత్యామ్నయాల వైపు ప్రభుత్వం దృష్టి సారించింది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు కోసం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని త్రిలోచనాపురం, మూలపాడు, కొటికలపూడి, జమీమాచవరం గ్రామాలను అమరావతి పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాలోని నాలుగు గ్రామాలను కూడా రాజధాని పరిధిలోకి కలిపితే కనీసం 4వేల ఎకరాలు ప్రభుత్వానికి సమకూరుతాయి. ఈ గ్రామాలు ప్రస్తుతం సీఆర్డీఏ పరిధిలో ఉన్నాయి. అమరావతి ప్రాంతానికి సమీపంలో ఉండటంతో ఇప్పటికే ఈ భూములకు డిమాండ్ ఉంది. తాజాగా వీటిని రాజధాని పరిధిలోకి తీసుకురావాలని స్థానిక నేతలు ప్రయత్నిస్తున్నారు.అమరావతిలో నిర్మించే స్పోర్ట్స్ సిటీ కోసం ఈ భూములను వినియోగిస్తారు. ఇబ్రహీంపట్నం మండలం లోని కొటికలపూడి, మూలపాడు, త్రిలోచనపురం, కేతనకొండ గ్రామాలను ప్రాథమికంగా భూ సమీకరణలో తీసుకోవాలని భావిస్తున్నారు. ఈ గ్రామాల్లోని భూములను భూ సమీకరణలో ప్రభుత్వం తీసుకుని రాజధానిలో రైతులకు ఇచ్చిన ప్యాకేజీ ఇవ్వాలని భావిస్తున్నారు.భూ సమీకరణ కోసం రెవెన్యూ అధికారులు నాలుగు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. భూ సమీకరణ కింద భూములు ఇవ్వడానికి రైతుల నుంచి సానుకూల స్పంద వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. రైతులు తమకు ఇచ్చే ప్యాకేజీ గురించి వివరాలు కోరారు. మరో సమావేశంలో వీటిపై స్పష్టత ఇస్తామని రెవెన్యూ అధికారులు చెప్పారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ, మూలపాడు, త్రిలోచనపురం, జమీమాచవరం ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాలన్నీ కృష్ణాతీరానికి సమీపంలో ఉండటం, ఇప్పటికే మూలపాడులో ఏసీఏ క్రికెట్ స్టేడియం ఉండటంతో ఈ ప్రాంతాలను అనువుగా భావిస్తున్నారు.మూలపాడు నుంచే కృష్ణానదిపై అమరావతికి ఐకానిక్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సీఆర్డీఏ ఇప్పటికే నిర్ణయించింది.హైదరాబాద్ నుంచి వచ్చే వారికి అమరావతి వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం అవుతుంది. మూలపాడులో భూములు అందుబాటులో ఉండటంతో వాటి పక్కనే ఉన్న కొటికలపూడి, జమీమాచవరం, త్రిలోచనాపురం గ్రామాలను కూడా అనువైన ప్రాంతాలుగా నిర్ణయించారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు 5 వేల ఎకరాల వరకు అవసరం అవుతాయని సీఆర్డీఏ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మూలపాడులో క్రికెట్ స్టేడియం ఉంది.దీనిని ఏసీఏ నిర్వహిస్తోంది. ఈ ప్రాంతంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. స్పోర్ట్స్ సిటీని తొలుత భవానీ ద్వీపానికి ఎగువ ఉన్న కృష్ణానది ద్వీప ప్రాంతాలైన చినలంక, పెదలంక గ్రామాలలో ఏర్పాటు చేయాలని భావించారు. ఈ భూములను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. కృష్ణానదిలో ఉండే లంక భూములు వరదల్లో మునిగిపోతుంటాయి. దీనికి తోడు కృష్ణా నదికి ఎగువ రిజర్వాయర్ల నిర్మాణం చేపడితే ఈ భూములపై ప్రభావం ఉంటుంది. దీంతో లంక భూముల్ని మినహాయించారు. స్పోర్ట్స్ సిటీలో భాగంగా నాలుగు గ్రామాల్లో అనేక క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తారు. మూలపాడు గ్రామంలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ యూనివర్శిటీలో అన్ని క్రీడలకు సంబంధించిన శిక్షణ, క్రీడా గ్రామాలు, కోచ్‌లు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా రంగానికి సంబంధించిన పరిశ్రమలు, ఇతర యూనిట్లు ఏర్పాటు చేస్తారు.

# 100 చోట్ల నేతల కరువు



**కడప, మే10( వెలుతురు):**
వైసిపి అధికారానికి దూరమైన తర్వాత పరిస్థితి మారిందా? ఇప్పుడే అసలు సిసలు కష్టాలు మొదలయ్యాయా? అధికారాన్ని అనుభవించిన వారు సైడ్ అవుతున్నారా? ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసినవారు ముఖం చాటేయడానికి కారణాలేంటి? ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగమే వికపించిందా? దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసిపి నాయకత్వం లోటు కనిపిస్తోందా? ఆ ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. జగన్ రెండోసారి విజయం కోసం చాలా రకాలుగా ప్రయోగాలు చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100చోట్ల కొత్త అభ్యర్థులను ప్రకటించారు. కొందరిని పక్కన పడేయడం, వేరే జిల్లాల నేతలను తీసుకొచ్చి పోటీ చేయించడం వంటి ప్రయోగాలు చేశారు. ఒకటి కాదు రెండు కాదు వంద చోట్ల వరకు ఇదే పని జరిగింది. కానీ అన్నిచోట్ల వైసిపి అభ్యర్థులు ఓడిపోయారు. దీంతో పక్కకు తప్పించినవారు అసంతృప్తితో పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారు. కొత్తవారు సైతం తమకెందుకులే అంటూ ముఖం చాటేస్తున్నారు. ఐదేళ్లపాటు మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం సైడ్ అయిపోతున్నారు. దీంతో వైసిపి అంటే జగన్ మాత్రమే అన్నట్టు నియోజకవర్గాల్లో పరిస్థితి ఉంది. ఇది ఇలానే కొనసాగితే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.వై నాట్ వన్ 175 అన్న నినాదంతో ఎన్నికల బరిలో దిగారు జగన్. వ్యతిరేకత ఉన్నచోట కొత్తవారిని ప్రయోగించారు. అయితే ఒక నియోజకవర్గంలో వ్యతిరేకత ఉన్నవారిని మరో నియోజకవర్గంలో అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు విజయనగరం జిల్లా రాజాం సిట్టింగ్ ఎమ్మెల్యే కంబాల జోగులపై వ్యతిరేకత ఉంది. ఆయనను తీసుకొచ్చి విశాఖ జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థిని చేశారు. పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబురావు తప్పించారు. ఆయనకు రాజ్యసభ పదవిని కట్టబెట్టారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో కంబాల జోగుల జాడలేదు. అలాగని గొల్ల బాబురావు సైతం పట్టించుకోవడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ కు భరోసా ఇచ్చిన నేత లేరు.అయితే ఒకటి రెండు నియోజకవర్గాలే కాదు.. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో వైసీపీకి సరైన నాయకత్వం లేదు. ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగాలు వికటించి చాలామంది నేతలు పార్టీకి దూరమయ్యారు. ఎన్నికలకు ముందు కొందరు పార్టీని వీడారు. ఎన్నికల తరువాత మరికొంతమంది పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎన్నికలకు ముందు పక్కకు తప్పించిన నేతలు అసంతృప్తితో ఉన్నారు. అప్పటి నుంచే వారు ప్రత్యర్థులతో చేతులు కలిపారు. అటువంటివారు వైసిపి క్యాడర్ను పట్టించుకునే స్థితిలో లేరు. పైగా తమ వెంట మెజారిటీ క్యాడర్ను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇలా ఎలా చూసుకున్నా వైసీపీకి ఇవి ఇబ్బందికర పరిణామాలే.2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ,22 పార్లమెంట్ స్థానాలతో అద్భుత విజయం సాధించింది వైసిపి.తాజా ఎన్నికల్లో అంతే సంచలనం సృష్టిస్తూ ఓటమి పాలైంది. పార్టీకి భవిష్యత్తు లేదనుకుంటున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నారు. మరి కొందరు రాజకీయంగా సైలెంట్ అవుతున్నారు. కొత్తవారు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. గత ఐదేళ్లుగా ఇన్చార్జిలుగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చేశారు. ఈ ఐదేళ్లు కష్టపడినా తమకు టిక్కెట్ దక్కుతుందన్న గ్యారెంటీ కూడా చాలామందిలో లేదు. అందుకే పార్టీ భారాన్ని మోసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.దీంతో వైసీపీకి నియోజకవర్గస్థాయిలో నాయకత్వ కొరత స్పష్టంగా కనిపిస్తోంది. మరి జగన్ ఎలా అధిగమిస్తారో చూడాలి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com